

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
బుధవారం | నవంబర్ 15, 2023 | www.navatelangana.com





ప్రజల రుణం తీర్చుకునేందుకే...

- పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-తొర్రూర్

ప్రజల రుణం తీర్చుకునేందుకే మళ్లీ పోటీ చేస్తున్నట్టు సిట్టింగ్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకరరావు అన్నారు. మంగళవారం తొర్రూరులో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీఎం ప్రసంగం అనంతరం ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడారు. 40 సంవత్సరాల తన రాజకీయ జీవితం పాలకుర్తి ప్రజలతో ముడిపడి ఉందని, ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశాన న్నారు. తనకు ఎక్కడా చెడ్డ పేరు లేదని, తనను మంత్రి అని ఈ ప్రాంత ప్రజలు ఎ వ ం ు పిలవరని, దయన్నగా ప్రజల హదయాల్లో చోటు చేసుకున్నానని తెలిపారు. దయన్న ఎప్పుడూ అందుబాటులో ఉంటాడని, ఆపదలో ఆదు కుంటాడని అన్నారు. ఏసీలో తిరిగేవారు కావాలా... ఎండలో మీతో పాటు తిరిగే మీ దయన్న కావాలా... ఆలోచించుకోవాలన్నారు. నియోజకవర్గంలో 10వేలమంది నిరుద్యో గులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని అన్నారు. 23 వేల మందికి డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించామని చెప్పారు. దేవాదుల ద్వారా 150 గ్రామాలకు సాగునీరు అందించామని, తొర్రూర్ మున్సిపాలిటీ డివిజన్ కేంద్రం చేసుకున్నామని గుర్తు చేశారు. 100 పడకల ఆసుపత్రి తెచ్చుకున్నామని, పెద్దవంగర మండలం చేసుకున్నామని తెలిపారు. మీ ఆశీర్వాద బలంతోనే ఏ రాష్ట్రంలో జరగని అభివద్ధి తెలంగాణలో పాలకుర్తి నియోజకవర్గంలో జరిగిందని అన్నారు. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేసే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్, పార్లమెంటరీ పార్టీ నాయకులు కేశవరావు, ఎంపీ దయాకర్‌రావు, రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుధాకర్ రావు, ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్ స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కడియం శ్రీహరికి దమ్ముంటే...

ఎమ్మెల్సీకి రాజీనామా చెయ్...

- కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కడియంకు దమ్ముంటే ఎమ్మెల్సీకి రాజీనామా చేసి బరిలో నిలవాలని సవాల్ విసిరారు. మంగళవారం జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన బహిరంగ సభలో టీపీసీసీ ప్రెసిడెంట్‌తో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. నాడు కేటీఆర్ సిరిసిల్లలో దళితులను థర్డ్ డిగ్రీతో కొట్టించి నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానంటే నమ్మలేదని, ఉప ముఖ్యమంత్రిగా 100 పడకల ఆసుపత్రి, డిగ్రీ కళాశాల దుస్థితికి ఈ ప్రాంత అధికార పార్టీ నేతలే కారణమన్నారు. 30 రాజకీయ చరిత్ర అని చెప్పుకుంటున్న కడియం శ్రీహరి రెండు సార్లు మంత్రిగా, ఓసారి ఎంపీగా, డిప్యూటీ సీఎంగా ఉండి నియోజకవర్గ అభివృద్ధి చూస్తే శూన్యమన్నారు. ఎన్‌కౌంటర్ల శ్రీహరిని అని నాడు వారి పార్టీ నాయకుడు హరీష్‌రావే అన్నారని గుర్తు చేశారు. తమ పార్టీ నాయకులను ఏమార్చి, కిడ్నాపర్ల శ్రీహరిగా మారానని విమర్శించారు. తాను కట్టించిన డబల్ ఇండ్లు, ఉద్యోగాలు చెప్తేనే ఓట్లు వేస్తారని, కిడ్నాపులతో అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఓటు హక్కు లేని, కనీసం ఇల్లు లేని కడియం ఓడిపోతున్నాననే భయంతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. దమ్ముంటే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి బరిలో నిలవాలని సవాల్ చేశారు. తెలంగాణను కాపాడుకోవడమే కాంగ్రెస్ గ్యారేంటీ పీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ తెలంగాణను కాపాడుకోవడమే కాంగ్రెస్ గ్యారేంటీ అన్నారు. రాజయ్య మొదటి కృష్ణుడైతే, రెండోది కడియం శ్రీహరి అన్నారు. వీరిద్దరూ సైలెంట్ గా ఉండి చెల్లె సుభద్ర గెలిపించుకోవాలని హితవు పలికారు. సోనియమ్మ నాయకత్వంలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. బిల్లా రంగాలుగా కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ఎక్కువగా ప్రచారం చేసింది వీరే కదా అన్నారు. ఇండ్లు, భూములు, నీళ్లు, ఉద్యోగాలు కావాలంటే ఇచ్చేది కాంగ్రెస్ పార్టీయని, కాంగ్రెస్ పార్టీ అంటేనే త్యాగమని దేశం కోసం ఇందిరా గాంధీ, ప్రపంచ శాంతికి రాజీవ్ గాంధీ చనిపోయిన చరిత్ర ఉందని, ఒక టిక్కెట్ కోసం అద్దంకి దయాకర్ త్యాగం చేయడం గొప్ప

మిగతా 2లో...

కేసీఆర్ పదేండ్ల అహంకారం పోవాలి..

కాంగ్రెస్ పార్టీ రావాలి

- నన్ను ఓడించడానికి కేసీఆర్ ప్రగతి భవన్ నుండి పైసలు పంపిండు
- పోచంపెల్లి కేటీఆర్ బినామీ...
- కుల,మతాల మధ్య చిచ్చులు పెడుతున్న బీఆర్ఎస్
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు



కేసీఆర్ పదేండ్ల అహంకారం పోవాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, నన్ను ఓడించడానికి కేసీఆర్ ప్రగతి భవన్ నుండి పైసలు పంపిండని, పోచంపెల్లి ఏ రాజకీయ నేపథ్యం

మిగతా 2లో...

మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తా

- 6 గ్యారంటీ పథకాలతో అండగా కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సెక్రెటరీ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్



మంథని నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తామని, 6 గ్యారంటీ పథకాలతో అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ఏఐసీసీ సెక్రెటరీ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు భరో సా ఇచ్చారు. మహాదేవ్‌పూర్ మండలంలోని అన్నారంలో సీతరామంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారం నిర్వహించారు. అన్నారం, నాగపెల్లి సెంటర్ పెల్లి, మద్దులపల్లి

మిగతా 2లో...

20 ఏళ్ల రాజకీయ జీవితంలో సీతక్క చేసింది ఏంటి?

ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

రాహుల్ గాంధీ ప్రియాంకలే పోటీ

నవతెలంగాణ - ములుగు

ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేది ధనసరి అనసూయ కాదని, ప్రియాంక, రాహుల్ గాంధీలే నని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి



మిగతా 2లో...

విచక్షణతో ఓటు వేయండి.. లేదంటే రాష్ట్రం ఆగమైతది

దయాకర్‌రావు గెలిస్తే మరింత అభివద్ధి తొర్రూరు ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



మెయిన్‌లో...

మార్పు కావాలంటే.. కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

తప్పుల కేసీఆర్ శిరచ్ఛేదనం జరగాల్సిందే.. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి



మెయిన్‌లో...

ప్రజల గుండెల్లో గులాబీ జెండా

అండగా ఉండి అభివృద్ధి చేస్తా.. జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి



వివరాలు 5లో...

అభివద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



మిగతా 2లో...

c m y k

అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కడియం శ్రీహరికి దమ్మంటే... ఎమ్మెల్సీకి రాజీనామా చెయ్...

విషయం కాదన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఇదే స్ఫూర్తితో, అధికారంలోకి వచ్చాక రానున్న రేవంత్ నాయకత్వంలో తగిన గుర్తింపు ఉంటుందనే గుర్తుంచుకోవాలన్నారు. ప్రజలను దోచుకొని దాచుకున్న సొమ్ముతో మరలా కొందామని ప్రజల్ని అవమానపరుస్తూ వస్తున్నారని, ఇస్తే తీసుకొని చేతి గుర్తు, కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ అభ్యర్థి సింగపురం ఇందిర, ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, రాష్ట్ర అబ్జర్వర్ శోభారాణి, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, ఉపాధ్యక్షులు జగదీష్ రెడ్డి, సుభాష్ రెడ్డి, కేశిరెడ్డి లక్ష్మారెడ్డి, లింగాజీ, చేపూరి చిరంజీవి, అనిల్, దిలీప్ రెడ్డి, మండలాల అధ్యక్షులు, పార్టీ శ్రేణులు, అనుబంధ కమిటీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తా..

పలుకుల, కాళేశ్వరంలోనూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. రాష్ట్ర ఆడపడుచులు పడుతున్న బాధలను చూసి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను ఇంటింటికి చేరవేస్తామని తెలిపారు. రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతులకు మెరుగైన కరెంటు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. రైతులకు ఉచితంగా విద్యుత్తును కాంగ్రెస్ ప్రభుత్వమే అందించిందని అన్నారు. కరెంటు సమస్యలు రాకూడదని భావించి జైపూర్ విద్యుత్ ప్లాంట్తో పాటు భూపాలపల్లి థర్మల్ పవర్ స్టేషన్ విభజన చట్టంలో క్రిటికల్ అలీ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇక్కడ ఒక్క లిఫ్ట్ ఏర్పాటు చేసి రైతులకి నీరు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రకాశ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోటరాజబాబు, అన్నారం ఎంపీటీసీ జిల్లా ఉపాధ్యక్షులు మంచినీళ్ళ దుర్గయ్య, అన్నారం, మద్దులపల్లి సర్పంచులు రమాదేవి, సునీత, మండల అధ్యక్షులు ఎండి అక్బర్‌ఖాన్, యూత్ అధ్యక్షులు కటకం అశోక్, మహిళా అధ్యక్షురాలు సత్యమ్మ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే చల్లా..

నవతెలంగాణ - నడికూడ

సీఎం కేసీఆర్ చేపట్టిన అభివద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరుతున్నారని పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. నడికూడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ సర్కారు తెలంగాణ అమలు చేసిందని అన్నారు. సీఎం కేసీఆర్ నేతత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. గతంతో పోలిస్తే గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి కండ్ల ముందే కనిపిస్తున్నదన్నారు. గ్రామాల్లో జరిగిన అభివద్ధి చూసి ఓర్వలేక బీజేపీ, కాంగ్రెస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రతి కార్యకర్త తిప్పికొట్టాలని సూచించారు. వారు పాలిస్తున్న రాష్ట్రాలలో ఏ పథకాలు అమలు అవుతున్నాయో నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్ల లోని శ్రీ వాగ్దేవి విద్యాలయంలో మంగళవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ రాగం కుమార్ తెలిపారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. సిబ్బంది వనిత,సంధ్య,లావణ్య,ఉషా,మమత పాల్గొన్నారు.

బాల్యం భవితకు అమూల్యం : ఎంపీడీవో

నవతెలంగాణ -మహాముత్తారం

బాల్యం భవితకు అమూల్యమని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అన్నారు. మంగళవారం మండలంలోని కేజీబీవీ పాఠశాలలోని బాలల దినోత్సవం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఇష్టంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. చదువుకోకపోవడం వల్ల జరిగే నష్టాలను కల్లకు కట్టినట్టుగా ప్రదర్శించగా వారిని అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనపరచిన విధ్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఎంపీఓ ఎం శ్రీనివాస్ రావు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పుణ్యవతి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ రావాలి

ఉందని రెండు సార్లు ఎమ్మెల్సీ అయిండు డబ్బులతో కాదా అని, పోచంపెల్లి కేటీఆర్ బినామీ అని, పోచమ్మ గుడిలో సోచ్చి ఆయన ప్రమాణాలు చేస్తాడా అని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సీతక్క అన్నారు. వెంకటాపూర్ మండలంలోని సింగర కుంటపల్లి,పాపయ్య పల్లి, నర్సాపూర్ కేశవపూర్, నారాయణ గిరి పల్లి, వెళ్తుర్లపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సీతక్క ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ పదేండ్ల అహంకారం పోవాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. గడిచిన 10 ఏండ్ల కేసీఆర్ పాలనలో పేద ప్రజలకు చేసింది ఏమి లేదని విమర్శించారు. హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కేసీఆర్‌ను గోతి తవ్వి పాతి పెట్టడం ఖాయమని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్ కేసీఆర్ బినామీలు తనను ఓడించడానికి వందల కోట్ల రూపాయలు పట్టుకొని ములుగు వచ్చి కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. ములుగు నియోజక వర్గంలో ఎన్నడూ లేని విధంగా మద్యం డబ్బులతో ఓట్లు కొందామని కుట్రలు పన్నుతున్నారని అన్నారు. పోచంపెల్లి శ్రీనివాస్ రెడ్డికి ఏ రాజకీయ నేపథ్యం ఉందని రెండు సార్లు ఎమ్మెల్సీ అయిండని, డబ్బులతోటి కాదా అని ఒక్కసారి ములుగు ప్రజలు ఆలోచన చెయ్యాలని కోరారు. కేటీఆర్, కేసీఆర్ బినామీని కాదని నార్కొ టెస్ట్ కయిన సిద్ధం అంటున్న పోచం పెల్లి పోచమ్మ గుడిలో అయిన సొచ్చి ప్రమాణం చేస్తావా అని అన్నారు. బిఆర్ఎస్ నాయకులకు రీతి ఉంటే మద్యం డబ్బులు పంచకుండా ప్రజల్లోకి వెల్లాలని, ఎవ్వరి దమ్ము ఎంటో తెలుస్తుందని అన్నారు. ప్రజల కోసం బాల్యంలోనే అడవి బాట పట్టి ఆయుధాన్ని ఎక్కు



పెట్టినట్టు తెలిపారు. ప్రాణాలు పోతాయని తెలిసి కూడా ఉద్యమంలో పని చేసినట్టు చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వంపై పోరాటం చేసినట్టు చెప్పారు. కెసిఆర్, కేటీఆర్ బినామీలను ముఖ్యమంత్రి కేసీఆర్ పంపించి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. తాను ప్రజలను నమ్ముకున్నానని, బీఆర్ఎస్ వారు డబ్బులను నమ్ముకున్నారని ఎద్దేవా చేశారు. చివరికి గెలిచేది ప్రజలేనని అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ అంటేనే.... పేదల పార్టీ

కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని ములుగు నియోజకవర్గంలో సీతక్క సేవలు అద్భుతం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం సీతక్క సమక్షంలో అబ్బాపూర్ గ్రామ వార్డు మెంబర్ గువ్వ రాజు కాంగ్రెస్ పార్టీ పెట్టిన పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి సీతక్క ఆధ్వర్యంలో చేరారు.

రాహుల్ గాంధీ, ప్రియాంకలే పోటీ..

అన్నారు. ఒక ఆదివాసీ బిడ్డ ఎమ్మెల్యేగా పోటీ చేస్తుంటే ఓర్వలేక ఢిల్లీ నుంచి ప్రియాంక, రాహుల్ గాంధీలను పిలిపించి మరీ సీతక్క సభ పెట్టించిందని అన్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో వేల కోట్లు దోచుకుని వాటిని తెలంగాణలోని 30 నియోజకవర్గాలకు డబ్బు సంచులను పంపిణీ చేస్తోందని అన్నారు. ఆమె నిజమైన ఆదివాసి బిడ్డ కాదని, గిరిజన దొరసాని అన్నారు. మంగళ వారం పొట్లాపూర్ పత్తిపల్లి, చింతకుంట, చింతలపల్లి, చిన్న గుంటూరు పల్లి, కోడిశాల కుంట తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించి ఆమె మాట్లాడారు. 20 ఏళ్ల అధికారంలో ఉన్న ఆమె ములుగు ప్రజలకు చేసింది ఏంటని ప్రశ్నించారు. వేల కోట్లు సంపాదించి నియోజకవర్గంలో వెదజల్లుతుందని ఆరోపించారు. రైతుల కు 24 గంటల కరెంటు ఇస్తుంటే అనసూయ మాత్రం రైతులకు ఉచిత కరెంటు ఎందుకని మాట్లాడుతున్నారని అ న్నారు. మరోసారి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలు ఇబ్బం దులు కొని తెచ్చుకున్నట్టేనని అన్నారు. మూడోసారి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అసైన్డ్ భూములకు పట్టాలు ఇచ్చే అంశాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ మేనిఫెస్టోలో పొందుపరిచి నట్లు వెల్లడించారు. పొట్లాపూర్ గ్రామంలో అన్ని వీధులకు సీసీ రోడ్లు వేయడంతో పాటు గోదావరి నీళ్లతో ఈ ప్రాంత భూములు సస్యశ్యామలమయ్యేలా కృషి చేస్తానని అన్నారు. టీఎస్ రెడ్‌కో చైర్మన్, ములుగు ఎన్నికల ఇన్‌చార్జి ఏరువ సతీష్‌రెడ్డి మాట్లాడుతూ... ఉచిత కరెంటు వద్దంటున్న కాంగ్రెస్ పార్టీని రైతులు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. రైతులను చులకనగా చూసే కాంగ్రెస్ పార్టీకి ఓటు ఎందుకు వేయాలని ప్రశ్నించారు. రామప్ప పాకాల నుండి వచ్చే నీటిని పొట్లాపూర్ గ్రామానికి మళ్ళించి ఈ ప్రాంత భూములు సస్యశ్యామలం అయ్యేందుకు తన వంతు కషి చేస్తానని అన్నారు. పొట్లాపూర్, పత్తిపల్లి గ్రామాల్లో పక్కా ఇల్లు, ప్రతి వీధికి సిసి రోడ్డు వేయించే విధంగా బాధ్యతలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. లతా అంకిరెడ్డి, ఎంపీటీసీ మహేష్ నాయక్, దివంగత మంత్రి చందూలాల్ తనయుడు ధరమ్‌సింగ్, సీనియర్ నేతలు నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గొత్తికోయలకు ఆశ్రయం ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం

రాష్ట్రంలో గొత్తికోయలకు ఆశ్రయం ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడె నాగజ్యోతి అన్నారు. మంగళవారం జిల్లా కేం ద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బడే నాగజ్యోతి మాట్లాడారు. ధనసరి అనసూయ సొంతలేని విధం



గా మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలను అయోమయానికి గురిచేస్తుందని అన్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో చేసిన అనుచిత కార్యకలాపాల మూలంగా అక్కడి మావోయిస్టులు ఆమె వాహనాలను తగలబెట్టారని ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా అనసూయ మాట్లాడితే సహించేది లేదన్నారు. గతంలో పోడు రైతులకు బుల్లెట్ల వర్షం కురిపించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, తమ పార్టీకి మద్యం ఇచ్చి ప్రలోబపెట్టి సాంస్కృతి లేదని అన్నారు. స్వచ్ఛందంగా ప్రజలు తనకు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మంత్రి సత్యవతి రాథోడ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సీతక్కకు సరికాదని అన్నారు. కేసీఆర్ మద్దతుతో ములుగు ప్రజల ముందుకు వచ్చిన తనకును గెలిపించాలని అభ్యర్థించారు. ములుగు గ్రంథాలయ సంస్థ చైర్మన్ పూరిక గోవింద్ నాయక్, తాటి కృష్ణ, కొమురం ధనలక్ష్మి, పార్టీ ములుగు మండల పార్టీ అధ్యక్షుడు వాదం ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, జిల్లా నాయకులు విష్ణు ,ఆరెందుల కుమార్, విజయరాం నాయర్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు స్లిప్పుల పంపిణీ కట్టుదిట్టమైన చర్యలు

జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్

నవతెలంగాణ-భూపాలపల్లి

అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్లు అందరికీ తప్పనిసరిగా ఓటర్ స్లిప్పు లు పంపిణీ చేసేవిధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, ఇతర రాష్ట్రస్థాయి అధికారులతో కలిసి వెబ్ క్యాస్టింగ్ నిర్వహణ, ఓటరు స్లిప్పుల పంపిణీ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సంద ర్భంగా సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ... క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణకు సంబంధించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని, దీనికి అవసరమైన మేర యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని అన్నారు. స్థానిక యువతను వెబ్ క్యాస్టింగ్ కోసం వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఓటరు స్లిప్పుల అందలేదని గతంలో అనేక ఫిర్యాదులు ఉన్నాయని, వాటి నివారణకు ముందస్తుగా ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని అన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీ పర్యవేక్షణ కోసం నోడల్ అధికారి నియమించాలని, ఫిర్యాదులు ఉంటే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు స్లిప్పుల పంపిణీ షెడ్యూల్ ను రాజకీయ పార్టీల ప్రతినిధులకు ముందస్తుగా తెలియజేయాలని అన్నారు. వివిధ రాజకీయ పార్టీల బీఎల్ఏలను సైతం భాగస్వామ్యం



చేయాలని అన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీ పై ప్రతి రోజూ నివేదికలు సమర్పించాలని అన్నారు. ప్రతి ఒక్క ఓటరుకు తప్పనిసరిగా ఓటరు స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థులకు, వారి అనుచ రులకు సి విజల్ యాప్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సంభందిత అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో కళా ప్రదర్శనలు

డిపిఆర్ఓ వంగరి శ్రీధర్

నవతెలంగాణ-భూపాలపల్లి

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ ఎలక్ట్రోరల్ పాటిస్పేషన్ (స్వీప్) కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు వినియోగంపై, ప్రతి ఒక్కరికి తమ ఓటు విలువను తెలిపే విధంగా, గ్రామీణ పట్టణ ప్రాంత ఓటర్లకు చైతన్యం కల్పించడానికి 10-10-2023 నుండి జిల్లా కలెక్టర్, స్వీప్ నోడల్ అధికారి జెడ్పీ సీఈవో ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి కలకారులు రెండు టీం లచే నిర్వహిస్తున్నట్టు డీపీఆర్ఓ వి శ్రీధర్ తెలిపారు. మంగళవారం భూపాలపల్లి మండలం రాజీవ్ నగర్,మొగుళ్ళపల్లి మండలం గణేష్ పల్లి గ్రామాలలో



కళా ప్రదర్శనతో ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్రంలో జరగబోయే సాదారణ అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓటర్లు విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకొని రాజ్యాంగ బద్దంగా వ్యవహరించాలని అవగాహన పెంపొందిస్తున్నారని శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రవీణ్ కుమార్, మహేందర్, రవి, ఎండి ఖలీల్ పాషా, స్వప్న, శ్యామల, రజిత, మౌనిక, రాధిక, సుమలత పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
బుధవారం | నవంబర్ 15, 2023 | www.navatelangana.com

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు సూరిపల్లి విద్యార్థులు

నవతెలంగాణ-నెక్కొండ

జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ ఖోఖో పోటీల్లో సూరిపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో 8వ తరగతి చదువు తున్న అన్నా, చెల్లెలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం బత్తుల పరమేశ్వర్ తెలిపారు. మెదక్ జిల్లాలోని తూప్రాన్లో నవంబర్ 15- 17వరకు జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో ఎనిమిదో తరగతికి చెందిన శీలం త్రినేష్, శీలం మౌనశ్రీ, మూడు జానకిలు పాల్గొననున్నారని పీఈటీ కోట రాంబాబు చెప్పారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, పిఈటి రాంబాబు లను మండల విద్యాశాఖ అధికారి వనమల్ల రత్నమాల, హెచ్ఎం పరమేశ్వర్, ఎస్ఎంసీ చైర్మన్ పరకాల వెంకట మల్లు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవీందర్, జోగయ్య, రమేష్, శాంతవతి, నర్సింగరావు, అన్నపూర్ణ, బాబు, వెంకటలక్ష్మి, వీరలక్ష్మి, శైలజలు అభినందించారు.



యువతే భవిష్యత్‌కు మూలాధారం : చల్లా



నవతెలంగాణ-సంగెం

పదేళ్లుగా తెలంగాణలో కల్లోలంలేని ప్రశాంత వాతావరణ ఉందని నేటి యువతే రేపటి భవిష్యత్‌కు మూలాధారమని పరకాల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని కుంటపల్లి, నల్లబెల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు, నాయకులు పలువురు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన 10 ఏళ్లకాలంలో కల్లోలాలు లేని ప్రశాంత వాతావరణం ఉందని, యువత మీరు రేపటి భవిష్యత్‌కి మూలాధారం అవుతారని గతంలో తెలంగాణ ఎలా ఉండేదని, ఇప్పుడు ఎలా ఉందని, అప్పటి తెలంగాణ రాష్ట్రంలో నీళ్ల కు, నిధులకు కోసం ఎదురు చూశామని, ఇప్పుడు మన నీళ్లు, నిధులు ఉన్నాయని, యువత ఆలోచించాలని అన్నారు. పార్టీలో చేరినవారిలో కుంటపల్లికి చెందిన రౌతు రాకేష్, ఆకుల శ్రావణ్, ఆకుల ప్రశాంత్, రౌతు శరత్, చిర్ర అన్వేష్, మైదం వినయ్, చిర్ర బన్నీ, నవీన్, ఆకుల శ్యామ్, రౌతు వంశీ, శ్రీకాంత్, రజినీకాంత్, నల్లబెల్లి గ్రామానికి చెందిన మాజీ సొసైటీ డైరెక్టర్ గాదె రాజిరెడ్డి, కూస రాజలింగం, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మేరు రాజు, కాగితాల నర్సింహాచారి, కాగితాల సాయి కుమార్, బైరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

రౌడీ రాజ్యానికి అవకాశం ఇవ్వద్దు

గీసుకొండ : పరకాల ప్రజలు గతంలో పరిపాలించిన రౌడీలకు అవకాశం ఇవ్వొద్దని, సంక్షేమ పథకాలతో తెలంగాణను అభివద్ధి చేసిన కేసీఆర్ ప్రభుత్వాన్ని గెలిపించాలని టిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా సతీమణి చల్లా జ్యోతి ప్రజలను కోరారు. మండలంలోని ఎలుకుర్తిలో ఇంటింటి ప్రచారంలో ఆమె మాట్లాడుతూ చల్లా ధర్మారెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించి ప్రతిపక్షాలకు ప్రజల సమాధానం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలుకుర్తి సర్పంచ్ జయపాల్‌రెడ్డి, శిరీష శ్రీకాంత్, కోట ప్రమోద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యాపారుల సిండికేట్‌తో పత్తి రైతు అన్యాయం

- ఏఐకేఎఫ్ జాతీయ కార్యదర్శి చందర్‌రావు

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ధరలు తగ్గించి కొనుగోలు చేస్తూ పత్తి రైతును దారుణంగా నష్టపరుస్తున్నారని అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్ రావు అన్నారు. తెలంగాణ రైతు సంఘం ప్రతినిధి బందం మంగళవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోని పత్తి యార్డును సందర్శించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐకేఎఫ్ జాతీయ కార్యదర్శి చందర్ రావు రైతుల పత్తిని పరిశీలించి, రైతులతో మాట్లాడు వారి పంటలకు లభిస్తున్న ధరలను, పంట పెట్టుబడులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంగళవారం అదిలాబాద్ మార్కెట్‌లో పత్తిధర క్వింటా రూ. 6930 ఉంటే వరంగల్ మార్కెట్ లో రూ.6775 జెండా పాట పాడి రూ. 6750 కొనుగోలు చేశారని తెలిపారు. పత్తి రైతులు ఇంతగా నష్టపోతున్నా మార్కెట్ అధికారులు పత్తి రైతు ఎమ్మెస్పీకి రూ.7020కి సీసీఐ వారికి విక్రయించే విధంగా రైతులను చైతన్య పరచకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా మార్కెట్ అధికారులు పత్తి రైతులకు సీసీఐ ద్వారా ఎంఎస్పి అందే విధంగా కృషి చేయాలన్నారు. అదేవిధంగా వివిధ మార్కెట్లలో ధరలు, అంతర్జాతీయ మార్కెట్ ధరలు రైతులకు తెలిసే విధంగా ఎలక్ట్రానిక్ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆన్ లైన్ తక్ పట్టి, ఆన్లైన్ పేమెంట్, పేమెంట్ అన్నిపంటలకు అమలుచేసి వ్యాపారాన్ని పారదర్శకంగా కొనసాగించాలన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాషిపాక రవీందర్ కార్యదర్శి గోనే కుమారస్వామి, కోశాధికారి కూస సంపత్ కుమార్ నాయకులు నాగుర్ల శంకర్ రావు, లాడే గోపాల్, ఆనంద్ రావు, రవీందర్, సమ్మయ్య, నర్సయ్య, లింగమూర్తి, శ్రీను, రాజిరెడ్డిలు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల సమగ్ర సమాచారం సేకరించాలి



- కేంద్ర ఎన్నికల పోలీస్ పరిశీలకులు రాజేష్‌కుమార్

నవతెలంగాణ-వరంగల్

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల సమగ్ర సమాచారం సేకరించాలని కేంద్ర ఎన్నికల పోలీస్ పరిశీలకులు రాజేష్ కుమార్ అన్నారు. మంగళవారం వరంగల్ (తూర్పు)-106 నియోజక వర్గ పరిధి లో గుర్తించబడిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పోలీస్ పరిశీలకులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్ధఏర్పాట్లకు అధికారులకు తగుసూచనలు చేశారు.

ఈ సందర్భంగా కొత్తవాడలోని ఏకశిలాస్కూల్, తుమ్మలకుంటలోని ప్రగతి స్కూల్, మండిబజార్ ప్రాంతంలోని కిడ్డీ స్కూల్, సుఫాస్కూల్, ఎల్లం బజార్ లో గల పూర్ణోదయ స్కూల్, ఖిల్లా వరంగల్ ప్రాంతంలో గల ఆరెల్లి బుచ్చయ్య పాఠశాల, పెరుకవాడలో గల ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాలను పోలీస్ ఆబ్జర్వర్ పరిశీలించారు.

అనంతరం పోలీస్ ఏసీపీ బోనాల కిషన్ క్రిటికల్ పో లింగ్ కేంద్రాల గురించి తెలియజేస్తూ వరంగల్ (తూర్పు) నియోజక వర్గంలో మొత్తం 230 పోలింగ్ కేంద్రాలలో 57 కేంద్రాలను క్రిటికల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని తెలిపిన క్రమంలో పోలీస్ పరిశీలకులు మాట్లాడు తూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గురించిన గత నేర చరిత్ర, అట్టి ప్రాంతంలో గల రౌడీషీట్‌ల నేరచరిత్రపై సమాచారం సేకరించాలని, రాజకీయ పార్టీల ప్రాధాన్యం, సునీతత్వం, మిశ్రమ సంస్కృతి ఉన్న ప్రాంతాలు ఏమైనా ఉన్నాయో గుర్తించాలని, వాహనాలు సులువుగా వెళ్లి తిరిగి రావడానికి మార్గాలను అన్వేషించాలని, గుడుంబా,మద్యం తో పాటు వివిధ మత్తు పదా ర్థాల ప్రభావం ఇట్టి ప్రాంతాల్లో ఏమేరకు ఉంటుం దో కనీస అవగాహన కలిగి ఉండాలని, అదనపు బలగాల మోహరింపుపై ప్రత్యేక కార్యాచరణ (ప్లాన్‌ఆఫ్‌యాక్షన్) ఉండాలని, ఇట్టి పోలింగ్ కేంద్రాలలో లైవ్ వెబ్ కాస్టింగ్ జరగాలని, రోజువారీ కార్యకలాపాలపై లా, ఆర్డర్ ప్రకారంగా తీసుకొన్న చర్యలు, కేసులు నమోదు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో అసి స్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ బోనాల కిషన్, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు వెంకటేశ్వర్లు, సురేష్ గౌడ్‌తో పాటు పోలీస్ పరిశీలకుల లైజన్ ఆఫీసర్ నిస్సార్ పాషా తదితరులు పాల్గొన్నారు.

స్వీప్ ద్వారా ఓటరు చైతన్యంపై అవగాహన కార్యక్రమాలు



నవతెలంగాణా-మట్టెవాడ

వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాల్లో భాగంగామెప్మా ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్ (తూర్పు) 106-నియోజకవర్గ పరిధి డివిజన్లలోని స్లమ్ ప్రాంతాల్లో ఓటరు చైతన్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ నోడల్ అధికారి కోలా రాజేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. స్వీప్‌లో భాగంగా, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటరు భాగస్వామ్యాన్ని పెంచేందుకు నగరంలోని ఎస్ఆర్ఆర్ తోట, దేశాయిపేట ప్రాంతాల్లో ఓటువేయడం వల్ల కలిగే ప్రయోజనాలను, ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యతపై స్థానిక ప్రజలకు ర్యాలీ లు చేపట్టి అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈర్యాలీలో స్వయం సహాయక మహిళ బృందాల సభ్యు రాళ్లతోపాటు స్థానిక మహిళలను, ప్రజలను భాగస్వాములను చేస్తూ ఓటుప్రాధాన్యతను వివరించిన ఆయన మాట్లాడుతూ ఎస్వీఈఈపి (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్-స్వీప్)-2023లో భాగంగా ఓటరు ప్రచార రథంలో ఉంచబడిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌ల ద్వారా ఓటు వేయు విధానంతో పాటు వేయబడిన ఓటు నిర్ధారణ వంటి అంశాల పై స్థానిక ఓటర్లకు అవగాహన కలిగించడం జరిగిందని తెలిపారు.

అనంతరం ర్యాలీలో పాల్గొన్న స్థానికులు, సిబ్బందిచే అధికారులు ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎంసీ రమేష్, సీవోలు సునీత, రమ, ఆర్‌పిలు స్వరూప, లావణ్య పాల్గొన్నారు.

కేసీఆర్ ఒక్కడితోనే తెలంగాణ ఏర్పడలేదు : రేవూరి



నవతెలంగాణ-సంగెం

పరకాల కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి ఎన్నికల ప్రచార యాత్ర ఊరూరా ఉత్సాహంగా కొనసాగుతోంది. మండలంలో బిక్కోజినాయక్ తండాతో మొదలై ఎలుగూరు స్టేషన్, నర్సానగర్, తిమ్మాపురం మీదుగా సాగింది. రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరిని కదిలించినా చల్లా ధర్మారెడ్డి అక్రమాల గురించే చెబుతున్నారని అన్నారు. అసైన్డ్ భూములు, చెరువు శిఖం భూములు,ప్రభుత్వ భూములను కబ్జా చేసిన దగాకోరుగా ప్రజల గుండెల్లో ధర్మారెడ్డి చెరగని స్థానమే సంపాదించుకున్నారని విమర్శించారు. నిమ్మగడ్డ షాడో ఎమ్మెల్యేగా కొనసాగుతూ ఉండడం అందరికీ తెలుసన్నారు. కెసిఆర్ ఒక్కడి పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడలేదని వందలాది మంది యువకుల బలిదానాలతో తెలంగాణ సిద్ధించిందని చెప్పారు. ఎన్నో ఆశలతో సోనియమ్మ ఇచ్చిన తెలంగాణను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. ప్రచారంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, ఎంపీపీ భీమగాని సౌజన్య, నాయకులు గన్నోజు శ్రీనివాసచారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల ముఖాల్లో చిరునవ్వే లక్ష్యం

ఆత్మకూర్ : సిట్టింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి లాగా గుట్టలను, ప్రభుత్వ భూములను దోచుకోవడానికి రాలేదు నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందించి వారిలో చిరున వ్వు చూడడమే నా లక్ష్యమని పరకాల ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం హన్మకొండ లోని రే వూరి నివాసంలో రాష్ట్ర ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత పర్వత గిరి రాజు, శ్రీధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా కార్యదర్శి మొద్దు ప్రవీణ్‌తోపాటు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీసంఖ్యలో రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువా కప్పి రేవూరి ప్రకాష్‌రెడ్డి స్వాగతించారు. చౌళ్లపల్లి సర్పంచ్ కంచ రవికుమార్ ఆధ్వర్యం లో బీజేపీ మాజీ మండల అధ్యక్షులు రాజిరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొక్కరకొండ గణేష్, సూరయ్య, ఎన్ రెడ్డి రమణ, మోటి వీరన్న, చిలుక చిరంజీవి, ఈసంపల్లి రాజుతోపాటు 200 మంది కార్యకర్తలు రేవురి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరగా వారంద రికీ పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్య నాయకులు గాజర్ల అశోక్, దామేరా మండల అధ్యక్షులు మాన్యం ప్రకాశ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నత్తి కోర్నెల్, కాంగ్రెస్ సర్పంచులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The general public are hereby informed that **Smt. Madtha Latha W/o Nagesh**, has approached M/s Shriram Finance Ltd, Basheerbagh Branch, Hyderabad for depositing her title deeds under registered Sale Deed vide Doc. No. 4109/2023 Dt:- 10-04-2023 by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) Seven days from today, failing which the loan amount will be sanctioned to **Smt. Madtha Latha W/o Nagesh** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF PROPERTY

All that part and parcel of Plot No 10 (Part), admeasuring 132.39 Sq.yds equivalent to 110.70 Sq.mtrs in survey No. 128/A , situated at Thorrur (Mandal & Municipality), Mahabubabad District, Telangana and bounded as follows:

North : Plot No-11 **South** : Open place in plot No-11 **East** : 20'ft wide Proposed Road **West** : Open Place of Enuganti Parvathalu & Brothers.

For NomosVistas, The Lawyers,
Govardhan Venu,
Advocate & CEO
C-701 Skyline & Sterling Residency,
Basheerbagh, Hyderabad 29.
Mob:- 9849091266

నవతెలంగాణ
హనుమకొండ
బుధవారం | నవంబర్ 15, 2023 | www.navatelangana.com

అభయ ఆంజనేయస్వామి కాలనీలో బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-హన్మకొండ

అపార్ట్‌మెంట్‌ల్లో నివసిస్తున్న నివాసితులను ఓటు అడిగే హక్కు ఒక్క దాస్యం వినయభాస్కర్‌కే ఉందని జిల్లా అధ్యక్షులు రెంటాల కేశవరెడ్డి, అభయ ఆంజనేయకాలనీ అధ్యక్షులు పెరుకారి శ్రీధర్‌రావులు అన్నారు. హంటర్‌రోడ్‌లోని 31వ డివిజన్‌లో అపార్ట్‌మెంట్ దర్శన్ అనే వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రతీ ఆదివారం ఒక అపార్ట్‌మెంట్‌కు అధికారులతో వచ్చి సమస్యలను వెంటేనే అక్కడిక్కడే పరిష్కరించిన వినయభాస్కర్‌కు అందరూ రుణపడి ఉన్నారని ఆ రుణం తీర్చుకునే అవకాశం కోసం అపార్ట్‌మెంట్ సభ్యులు నవంబర్ 30వ తేదీ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. వినయన్నకు అపార్ట్‌మెంట్‌వాసులతో ఉన్న బంధం కుటుంబ సంబంధమని వినయ్ అన్నకు జీతాంతం రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రెంటాల కేశవరెడ్డి, అభయాంజనేయస్వామి కాలనీ అధ్యక్షులు పెరుకారి శ్రీధర్ రావు, జిల్లా అపార్ట్‌మెంట్ గౌరవ అధ్యక్షులు గుర్రాల ప్రభాకర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ప్రసాద్‌రెడ్డి, దోమకుంట్ల రాజ్‌కుమార్, మారుకాల దామోదర్ రెడ్డిలు పాల్గొన్నారు.

కడుపులో పెట్టుకొని చూసుకుంటా

- ఎంఎల్‌సీ పాడి కౌశిక్‌రెడ్డి



నవతెలంగాణ-కమలాపూర్

రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలంతా తనకు ఓటు వేసి కాపాడుకోవాలని నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని శంబునిపల్లి, కానిపర్తి, దేశరాజుపల్లి, పంగిడిపల్లి గ్రామాల్లో జరిగిన ప్రచార కార్యమాల్లో భాగంగా ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. నాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపిస్తే నియోజకవర్గంలోని ప్రజలందరినీ కడుపున పెట్టుకొని కాపాడుకుంటానన్నారు. నియోజకవర్గం మొత్తం బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉందని, ఎక్కడ ఓడిపోతామేమోనని భయపడి కొంతమంది నాపై లేనిపోని ఆరోపణలు చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. దమ్ము ధైర్యం ఉంటే రాజకీయంగా తనని ఎదుర్కోవాలని ఆయన సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పెండ్యాల రవిందర్ రెడ్డి, శైలజ, నాగేంద్ర, దాసరి, రమేష్, గుబిరె సుగుణాకర్‌రావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు ...

కమలాపూర్ మండలంలో బీజేపీకి భారీ షాక్ తగిలింది. బీజేపీ నుంచి నాయకులు మంగళవారం పాడి కౌశిక్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. దేశరాజుపల్లి బిజెపి గ్రామఅధ్యక్షుడు ఎండి పాషా, కార్యదర్శి ఒగ్గోజు సదయ్య, బూతు అధ్యక్షుడు కృష్ణ తదితర నాయకులు చేరారు.

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

- కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి



గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు అని కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సెంట్రల్ లైబ్రరీలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, డీన్, అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ కె.వేణుమాధవ్‌లు సంయుక్తంగా జ్యోతి వెలిగించి ప్రారంభించి లైబ్రరీ సమాచార బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో నవంబర్ 14 నుండి 20 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కొనసాగుతాయని తెలిపారు. డిజిటల్ లైబ్రరీలో 1000 సరికొత్త శీర్షికలు, 9000 డిజిటల్ జర్నల్స్‌తో పుస్తక ప్రదర్శనను నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రంథాలయాలు విజ్ఞానం, వ్యక్తిగత ఎదుగుదల, సాధికారత, విద్యార్థుల చైతన్యాన్ని పెంపొందించే అమూల్యమైన సంస్థలన్నారు.తాజా సాంకేతిక డొమైన్‌లపై జ్ఞానాన్ని నవీకరించడానికి లైబ్రరీలో ఎక్కువ సమయం గడపడం చాలా ముఖ్యమ న్నారు. ఐఐఆర్‌ఈ సంస్కృతిని పెంపొందించడానికి, లైవ్ ప్రాజెక్ట్‌ను రూపొం దించడానికి వి ద్యార్థి సంఘం ప్రయోజనం కోసం మేము ఇ-వనరుల కోసం రిమోట్ యాక్సెస్‌ను కూడా ప్రవేశపెట్టామని తెలిపారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్‌రెడ్డి మాట్లాడుతూ డిజిటల్ లైబ్రరీ, ప్రఖ్యాత జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్, 16115 శీర్షికలు, బ్యాక్‌వాల్యూమ్‌లు ఉన్నా యని, 6022 ఇ-పుస్తకాలు, తప్పనిసరి జర్నల్స్ సబ్‌స్క్రిప్షన్‌ల ద్వారా 50, 866 ఆన్‌లైన్ జర్నల్స్‌తో 84575 పుస్తకాలు అత్యాధునిక లైబ్రరీ సౌకర్యాలను మా యాజమాన్యం కల్పిస్తోందనితెలిపారు.

ఈ కార్యక్రమంలో డీన్, అకడమి క్ అఫైర్స్ ప్రొఫెసర్ కె.వేణుమాధవ్, లైబ్రేరియన్ కె.ఇంద్రసేనారెడ్డి, లైబ్రరీ అడ్వైజరీ కమిటీ అధ్యక్షురాలు ప్రొఫెసర్ ఎం.శ్రీలత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి.రమేష్‌రెడ్డి, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ డి.ప్రభాకరా చారి, యమ్.నిరంజన్ (అసిస్టెంట్ లైబ్రేరియన్), లైబ్రరీ సిబ్బంది, ప్రిన్సిపల్ ఆఫీస్ సూపరింటెండెంట్లు సతీష్, రవీందర్‌తో పాటు వివిధ విభాగాల డీన్స్, విభాగాదిపతులు, పలువురు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులే తల్లిదండ్రులతో ఓటు వేయించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-హనుమకొండ

విద్యార్థులు తమ కుటుంబంలో ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరినీ ఓటు వేసే విధంగా మీవంతు బాధ్యతగా చైతన్యం తీసుకురావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.హనుమకొండ లష్కర్ బజార్‌లోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో స్వీప్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓటరు చైతన్యంపై మంగళవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భావి భారత ఓటర్లైనా విద్యార్థులూ ఓటు హక్కు కలిగిన తమ కుటుంబ సభ్యులతో పాటు చుట్టుపక్కల ఉన్నవారు ఓటును తప్పకుండా వేసే విధంగా చైతన్యం తీసుకువచ్చే బాధ్యతను కలిగి ఉండాలన్నారు. ఎన్నికల్లో పల్లెలు, పట్టణాల్లోఎక్కువ ఓటింగ్‌శాతం పెరిగే విధంగా కృషి చేద్దామన్నారు. జిల్లాలో తొలిసారిగా పశ్చిమ నియోజకవర్గంలో పాఠశాల విద్యార్థులు ఓటును గురించి చైతన్యం తీసుకువచ్చే విధంగా, ఓటు హక్కు కలిగిన వారిని ఓటు వేసేలా ప్రయత్నం చేసే ప్రమాణ పత్రం కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమం చేపట్టాలని డిఈవోకు సూచించారు. ఓటు వేసేవిధంగా పాఠశాల స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు ప్రమాణ పత్రంలో ఓటు ఉన్నవారి సంతకాలను తీసుకుని పాఠశాలలో అందజేయాలన్నారు. మిషన్ 2029లో ఓటింగ్ శాతం పెరిగేవిధంగా కృషి చేద్దామన్నారు.

ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్ల మాట్లాడుతూ నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో ఓటు వేయించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా డిఈవో డాక్టర్ అబ్దుల్ హై మాట్లాడుతూ నవంబర్ 28వరకూ ఓటు హక్కు పై చైతన్యం తీసుకువచ్చే ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓటు హక్కు ఉన్న ప్రతి పేరెంట్ ఓటు వేసే విధంగా విద్యార్థుల్లో చైతన్యం తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమం అన్ని పాఠశాలల్లో అమలయ్యేవిధంగా ఎంఈవో, హెచ్‌ఎం, సిఆర్పిలకు వెంటనే తెలియజేస్తామన్నారు. ఈ సందర్భంగా ఓటు హక్కు కలిగిన తమ కుటుంబ సభ్యులతో ఈ నెల 30వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఓటును తప్పకుండా ఓట్లు వేయిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ' ఓడిపోనియ్యకు నీ ఓటును ' అంటూ సాగిన గీతానికి విద్యార్థినులు నత్యం చేశారు. అదేవిధంగా వేయిద్దాం.. వేయిద్దాం, కుటుంబ సభ్యులతో ఓటును వేయిద్దాం, గెలిపిద్దాం.. గెలిపిద్దాం.... ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం అంటూ నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసర్ హరిప్రసాద్, కమ్యూనిటీ మొబిలైజెషన్ ఆఫీసర్ బోయినపల్లి రాధ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలోనే మైనార్టీల సమగ్రాభివృద్ధి

- దాస్యంను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆత్మీయసమ్మేళనంలో హోంమంత్రి మహ్మద్‌అలీ ముస్లింలకు పిలుపు

నవతెలంగాణ-హన్మకొండ



ముస్లిం మైనార్టీల సంక్షేమే లక్ష్యంగా కే సీ ఆర్ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర హోంమంత్రి మహమ్మద్‌అలీ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత గత పదేళ్లుగా ముస్లిం మైనారిటీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ చేసిన అభివద్ధి మరువరానిదన్నారు. మంగళవారం జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముస్లింల ఆత్మీయ సమ్మేళనంలో మహమ్మద్ అలీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు ముస్లిం మైనార్టీలకు చేసిందేమీలేదని ఆయన విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాతనే ముస్లిం విద్యార్థులకు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటుచేసి నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారని అన్నారు. ఆడపిల్లల పెళ్లిలకు మేనమామ లాగా షాదీ ముబారక్ ద్వారా రూ.1,10016 లను ఇస్తున్నారని తెలిపారు. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి కేసీఆర్ ఓవర్సీస్ పథకంలో 3300 మంది విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్య అనుభవిస్తున్నారని ఆయన చెప్పారు.

తెలంగాణలో ముస్లిం మైనార్టీల సంక్షేమం ధ్యేయంగా కేసీఆర్ ప్రభుత్వం పని చేసిందని ఆయన గుర్తు చేశారు. బిజెపితో బీఆర్ఎస్ అంతర్గత సంబంధాలు ఉన్నాయని వస్తున్న ఆరోపణలో నిజంలేదని ఆయన స్పష్టం చేశారు.డిసెంబర్ 3 తర్వాత తెలంగాణలో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.5000 కోట్లతో ముస్లిం మైనారిటీలకు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడానికి సీఎం కేసీఆర్ సంసిద్ధత వ్యక్తం చేశారని అన్నారు. అచ్చువ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయాలని దాస్యం వినయ్‌భాస్కర్ కు మైనారిటీలంతా ఐక్యతతో పనిచేసి భారీ మెజారిటీ ఇవ్వాలని అన్నారు.

ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో మైనార్టీల పాత్ర ఎంతో ఉందని ఆయన కొనియాడారు.అందుకోసం మైనార్టీలకు తాను అండగా ఉంటూ వచ్చానని ఆయన గుర్తు చేశారు. తాను అన్ని మతాలకు గౌరవం ఇస్తానని తాను గుడికి, మసీదుకి, చర్చికి వెళ్తానని అన్నారు. బీఆర్ఎస్‌ను ఓడించే సత్తా లేక అనేక ఆరోపణలు చేస్తున్నారని, అందులో ఏ ఒక్కటి నిజం లేదని అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్ర నాది అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జీవితమంతా రాజకీయం కోసం కాదని ఆపదలో ఉన్నవారికి ఆదుకునే విధంగా ఉండాలన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో రాజకీయాలకతీతంగా సేవలు చేశారని ఈ సందర్భంగా తెలిపారు. ఈసారి ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు తనను గెలిపించడానికి కట్టుబడి ఉండాలని ఆయన కోరారు.మీకు అండగా ఉన్నానని,భారీ మెజార్టీతో గెలిపిస్తే ఐదు సంవత్సరాలు సేవ చేస్తానని అన్నారు. మైనారిటీ నాయకులు అతిధులను శాలువాతో సన్మానించి, గజమాలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమానికి మహమ్మద్ కుదూస్ సభాధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల నుండి 300 మంది వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి హోంమంత్రి మహమ్మద్ ఆలీ మరియు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఖాదీ బోర్డు చైర్మన్ మౌలానా యూసఫ్ జాహిద్,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు నయీముద్దీన్, జహీర్, బ్లూ బర్డ్ విద్యాసంస్థల కార్యదర్శి అబ్దుల్ మాజీద్, మౌలానాసయ్యద్, మసూద్ మహమ్మద్, ఖాసింఖాన్, మహమ్మద్ అబ్దుల్, ఖుద్దూస్, అన్వర్, కల్పలత సూపర్ బజార్ వైస్ చైర్మన్ షఫీ, మహమ్మద్, అఫ్జల్,సోనీ, బియా బని, హుస్సేన్, ఖలీల్, మహమ్మద్ షరీఫ్, మమ్మద్ అన్వర్, తస్లీమా కౌర్, ఇస్మాయిల్, రజియా, రిజ్వానా, సత్తార్ , కరీమున్నీసా బేగం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
బుధవారం | నవంబర్ 15, 2023 | www.navatelangana.com

జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నియోజక వర్గ కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ బహిరంగ సభలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇందిర ఆధ్వర్యంలో మంగళ వారం కారు పార్టీకి గుడ్ బై చెప్పి, కాంగ్రెసుకు జై... కొట్టిన సీనియర్ నాయకులు మారపాక రవిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ నియోజక వర్గంలో అధిక సంఖ్యలో ఉన్నటువంటి మాదిగ, సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇచ్చి కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ నియోజక వర్గ అభ్యర్థిగా పార్టీ టిక్కెట్ ఇవ్వడం హర్షణీయమన్నారు. నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయ సంకేతాలు ఖాయమైందని, మెజారిటీతో విజయం



పొందడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పాటుపడాలని, చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి గెలుపుకై ఇంటింటికి ప్రచారం

నవతెలంగాణ-తరిగొప్పుల



జనగామ నియోజకవర్గం సీపీఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కామ్రేడ్ మోకు కనకా రెడ్డి గెలుపుకై మండల కేంద్రంలోని నర్సాపూర్, అబ్దుల్ నాగారం, పోతారం, అక్కరాజుపల్లి, అంకుషపుర్ గ్రామాలలో ప్రచారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మండల పార్టీ ఇంఛార్జి భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహి స్తున్న సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకా రెడ్డి గెలుపు కోసం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈప్రచార కార్యక్రమంలో కంతి ఆంజనేయులు, ప్రజ్ఞపురం నర్సింహులు, సంపత్, యాదగిరి, రమేష్, ప్రజలు హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

జనగామ:



సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనుక రెడ్డి గెలుపు కోసం ఆ పార్టీ కార్యకర్తలు శ్రేణులు ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఐద్వా ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని బాణాపురం ఏరియా లో, జనగామ మండల సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మరిగడి గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పట్టణములోని బాణాపురం ఏరియాలో ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు ఇంటింటా తిరుగుతూ సుత్తె కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. మరి గాడి గ్రామంలో మండల పార్టీ కార్యదర్శి గౌడ నరేందర్ ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . ప్రజా ఉద్యమాలకు గడ్డం జనగామ ప్రాంతం నుండి కమ్యూనిస్టు అభ్యర్థి కనకారెడ్డిని గెలిపించాలని కోరారు.

తొర్రూర్ సభలో ప్రజా నాయకులు

నవతెలంగాణ-దేవరుప్పుల



సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ మంగళవారం తొర్రూర్ పట్టణంలో నిర్వహి ంచగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజల మన్ననలు పొందిన నాయకులు పల్లా సుందం రాంరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్, ఏల సుందర్‌లను బీఆర్ ఎస్ అధినేత చంద్రశేఖర్‌రావులకు ప్రత్యేకంగా పరిచయం చేశారు. జెడ్పీటీసీ పల్లా సుందర్ రాంరెడ్డి బార్గవి తమదైన శైలిలో అకాల మరణం చెందిన , అర్దికంగా చితికిన కుటుంబాలకు పార్టీలకు అతీతంగా ఆర్థిక సాయంతో పాటు భరోసా ఇస్తూ ప్రజాలతో మమేకమై ఉన్నారు .అదే విధంగా పెద్దమడూరు గ్రామానికి చెందిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ తనదైన శైలిలో మండలంలోని పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు సహాయం, అదే సామాజిక వర్గానికి చెందిన సర్వాయి పాపన్న విగ్రహలను, గ్రామ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రపలతో పాటు, వల్మిడి సీతారామచంద్ర స్వామి ప్రతిమ ఉత్సవ విగ్రహాలను, గ్రామగ్రా మాన ఆధ్యాత్మిక కోసం గుడి నిర్మాణల కోసం ఆర్థికంగా కృషితో ఆనతి కాలంలోనే తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు పొందారు. ప్రముఖ రియాల్టర్ ఏల సోమ సోమ సుందర్ యువతను ప్రోత్సహిస్తూ అణగారిన కుటుం బాలకు ఆర్థిక సాయం చేయూతనిస్తూ, మండల కేంద్రాల్లో ఏర్పడ్డ కోతుల బాధ నుంచి విముక్తి చేశారు. ఇప్పటికి మండలం నుంచి పది వేల కోతులను పట్టించి ఏటూరునాగారం అడవిలో సోంత ఖర్చులతో వదిలారు. ఈవిధంగా మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయా కర్, ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశంల సహకారంతో మండలంలో ప్రజా నాయకులు తమదైన శైలిలో దూసుకు పోతున్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT JANGAON
S.O.P.NO. 1 OF 2022

Between :-
Pilli Bhulaxmi and others ...Petitioners
AND
The Senior Bank Manager and another ...Respondents
To
TO WHOM SO EVER CONCERN
Whereas the above named Petitioners has made an application U/Sec. 372 OF INDIAN SUCCESSION ACT 1925 FOR GRANT OF SUCCESSION CERTIFICATE

You are hereby required any interest in the matter to appear in this court in person or by a pleader duly instructed on the ***29th day of November 2023*** at 10-30 AM, failing which they said Application will be heard and determined exparte.

Given under my hand and seal of Court this 13th day of November 2023.

//BY ORDER OF THE COURT//
N. RAM MOHAN REDDY
ADVOCATE-JANGAON
CELL NO. 9440571711

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: ఎమ్మెల్యే అభ్యర్థి కడియం



నవతెలంగాణ-లింగాలఘనపురం

ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ, సంక్షేమ పథకాలు అమలు, తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ కార్యాచరణపై ప్రజలకు అవగాహన కల్పించి గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం బీఅర్ఎస్ పార్టీ జనగామ జిల్లా కార్యాలయంలో లింగాలఘనపురం బీఅర్ఎస్ మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈసందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ ఈనెల 20వ తేదిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. నవంబర్ 15, 16, 17 తేదీలలో రెండవ విడత గడప గడపకు బీఆర్ఎస్ ప్రచారాన్ని చేపట్టాలని కడియం శ్రీహరి అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి , జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, ఎంపీపీ చీట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ బొల్లపల్లి కృష్ణ, జిల్లా నాయకులు బొల్లంపల్లి నాగేందర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు దుసరి గణపతి, జిల్లా రైతు బంధు సమితి సభ్యులు వంచ మనోహర్‌రెడ్డి, పాక్స్ చైర్మన్ బుషిగంపల ఉపేందర్, మాల్గం శ్రీశైలం, మార్పు శ్రీనివాస్‌రెడ్డి, సమన్వయకమిటీ సభ్యులు, క్లస్టర్ ఇంచార్జిలు, క్లస్టర్ సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, గ్రామ రైతు కోఆర్డినేటర్స్, గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ బూత్ కన్వీనర్స్, బూత్ కమిటీ సభ్యులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో గులాబీ జెండా.. అండగా ఉండి అభివృద్ధి చేస్తా

పల్లా సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-జనగామ

ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో గులాబీ జెండా ప్రజల గుండెల్లో నిలిచి పోయిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసం వద్ద నియోజక వర్గంలోని నర్మెట మండలకేంద్రం నుంచి 30 మంది కాంగ్రెస్ నాయకులు, బచ్చన్న పేట మండలం బసి రెడ్డిపల్లి



నుంచి 30 మంది కాంగ్రెస్ నాయకులు అభ్యర్థి పల్లా సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యలు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసం దర్భంగా అభ్యర్థి పల్లా మాట్లాడుతా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే అగ్రగామిగా నిలిపిన బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించుకునేందుకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు.. బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు సైనికుల్లా కలిసి రావాలని పార్టీలో చేరిన వారికి సూచించారు. కష్టపడ్డవారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని, బీఆంఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని తెలిపారు.

రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలి: కొమ్మూరి

నేడు జనగామలో భారీ బహిరంగ సభ

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్/జనగామ

పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పాల్గొనే స్థానిక క్రిస్టన్ మైదానంలో నిర్వహించే నేటి సమర శంఖా రావం భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరై వివజయవంతం చేయాలని డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక గాయత్రి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనగామ నియోజకవర్గం వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, ప్రజాప్రతినిధులు వేలాదిగా తరలిరావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడినప్పటి నుండి కేసీఆర్ నీళ్ళు, నియామకాలు అని అబద్దాలు చెప్పి తెలంగాణలో అధికారంలోకి వచ్చారని, నాటి నుండి భూ కుంభకోణాలు, గనుల కుంభకెఓణాలు, ఇసుక కుంభకోణాలు చేయడమే కాకుండా తెలంగాణలో నిరుద్యోగులకు ఉద్యోగం ఇవ్వలేదని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులకు 15 తారీఖు వచ్చినా వేతనాలు రావడం లేదని, ఎన్నికల ప్రచారంలో ఎక్కడికెళ్ళినా ఇదే విషయమై చెబుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి తారీఖు ఉద్యోగులకు వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కేసిఆర్ ముఖ్యమంత్రి అయి ఉండి కూడా అబద్దాలు చెబుతున్నారని, ప్రజల్లో ఆయన విశ్వాసాన్ని కోల్పోతున్నారన్నారు. జనగామ జిల్లాకు తీసుకువచ్చిన గోదావరి జిలాలలను దొంగతనంగా సిద్ధిపేట జిల్లాకు తరలించుకుపోయారని ఆరోపించారు. నియోజక వర్గంలో రెండు లక్షల మంది ఓటర్లున్నారని, ఇందులో ఒక్కరు కూడా పోటీ చేసేం దుకు అర్హుడు కాదా అని, పల్ల రాజేశ్వర్‌రెడ్డి లాంటి స్థానికేతరుడిని ఇక్కడ ఎందుకు దింపుతున్నారని ప్రశ్నించారు. తాను స్థానికుడినని, గతంలో శాసన సభ్యునిగా అభివృద్ధి



చేశానని, ప్రజలకు అందు బాటులో ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్‌లు సత్యనారాయణరెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, మాజీ ఎంపిపి ధర్మ గోవర్ధన్‌రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఎంపిటిసి మెరుగు బాలరాజు గౌడ్, నాయకులు బడికె కృష్ణ స్వామి, జక్కుల వేణుమాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగరబోయిన మల్లేశం, కౌన్సిలర్ గాదెపాక రాంచంద్రం, కట్ట కృష్ణ, నర్సింగరావు, దాసరి క్రాంతి తదతరులు పాల్గొన్నారు.

ప్రతి ఓటర్‌కు ఓటరు స్లిప్పు అందేలా కట్టుదిట్టమైన కార్యాచరణ



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు అందేలా కట్టుది ట్టమైన కార్యాచరణను జిల్లాలో అమలు చేయాలని రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. మంగళవారం హైదరాబాదు నుండి రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి వెబ్ కాస్టింగ్ నిర్వహణ, ఓటర్ స్లిప్పుల పంపిణీపై జిల్లా ఎన్నికల అధికారులతో ఆయన వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, సహాయ జిల్లా ఎన్నికల అధికారి సుహాసిని, సంబంధిత సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు సంబంధించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని, అవసరమైన మేర యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని, స్థానికంగా అందుబాటులో ఉండే కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న యువతను వెబ్ కాస్టింగ్ కోసం వినియోగి ంచుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఓటర్ స్లిప్పులు అందలేదని గతంలో అనేక ఫిర్యాదులు ఉన్నాయని, వీటి నివారణ కోసం ఎన్నికల కమిషన్ ముందస్తుగా ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించిందని, పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ స్లిప్పుల ముద్రణ చేసి వాటి పంపిణీ పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈసమావేశంలో డిఆర్డిఓ మొగులప్ప, సిపిఓ ఇస్మాయిల్, దుర్గారావు, ఏఓ రవీందర్, ఎన్నికల తాసిల్దార్ శ్రీనివాస్, విక్రం, సంబందించిన అధికారులు పాల్గొన్నారు.

సి-విజిల్ యాప్‌ను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి: కలెక్టర్

జిల్లాలోని మూడు నియోజకవర్గాలలోని రాజకీయ పార్టీల ప్రతినిధులు సి-విజిల్ యాప్‌ను వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధుఏలు, జిల్లా ఎన్నికల వ్యయ, సాధారణ పరిశీలకులు కె.రాజమణి, రవిష్ గుప్తా, గున్నత్ ఝూలతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు నియోజకవర్గాల పరిధిలో ఎన్నికల నిర్వహణకు తీసుకోవల్సిన చర్యలు, జాగ్రత్తలు విధులు పక్కాగా జిల్లా ఎన్నికల అధికారి అమలు చేస్తున్నారని, అందరు సి-విజిల్ యాప్‌ను వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నుండి ఉడుత రవి యాదవ్, బిజెపి నుండి విజయ్ భాస్కర్, బిఆర్ఎస్ నుండి రావెల రవి, టిడిపి నుండి శ్రీధర్, సిపిఎం నుండి ప్రకాశ్, కలెక్టరేట్ ఎఓ రవీందర్ తదతరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాం



నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్మురళి నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు కత్తి స్వామి అన్నారు మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా కత్తి స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళి నాయక్ మండలం నుండి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు మండలంలోని 51 బూత్‌ల నుండి క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ కార్య కర్తలు సైనికుల్లా పనిచేసి భారీ మెజార్టీ తీసుకువస్తామన్నారు. మండల అధ్యక్షులు నునావత్ రమేష్ మనస్ఫూర్తితో ఉన్నాడని, రెబెల్ గా నామినేషన్ వేశాడని విరమించుకొని మాతో వస్తాడని అందరం కలిసి మెలిసి ఎమ్మెల్యే అభ్యర్థి మురళినాయక్ భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మదవపెద్ది అమరేందర్ రెడ్డి , పీఏసీఎస్ డైరెక్టర్ వేం శ్రీనివాస్ రెడ్డి , మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి యాకూబ్ పాషా, ఓబీసి స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పిండ్రాల రాందాసు, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బొడిగా సతీష్ , సీనియర్ నాయకులు ఉప్పలయ్య, కన్నెబాయిన వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



బాలలు ఆరోగ్యంగా ఉంటేనే

ఉన్నత లక్ష్యాలను సాధించగలరు: కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

బాలలు ఆరోగ్యంగా ఉంటేనే ఉన్నత లక్ష్యాలను సాధించగలరని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. మంగళవారం బాలసదనంలో మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సంయుక్తంగా బాలికల బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సభను జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. బాల బాలికలందరూ సరైన పోషక ఆహారం తీసుకోవాలని సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని తెలియజేశారు. జిల్లాలో బాలుర కోసం చిల్డ్రన్ హోం అవసరం ఉందని, బాలికల బాలసదనం లో రక్షణ సంరక్షణతో పాటు బాలికలకు డ్రాయింగ్, డాన్స్,ఆర్ట్ వంటి కార్యక్రమాలను నిర్వహించాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. అనంతరం బాలల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన ఆటల పోటీలకు బహుమతులను అందజేశారు. కేక్ కట్ చేసి బాలికలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి , జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు , జిల్లా వైద్యాధికారి అంబరీష , చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ డా .నాగవాణి, సభ్యులు డా. అశోక్ , డా.డేవిడ్ ,బాల రక్షాభవన్ కోఆర్డినేటర్ లక్ష్మి, సిడిపిఒ లు డెబోరా ,శిరీష బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు వీల్ చైర్ సౌకర్యాలు

మహబూబాబాద్:

జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగులకు వీల్ చైర్ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు. మంగళవారం పోలింగ్ కేంద్రాలలో ఓటు వేసేందుకు విచ్చేసే దివ్యాంగులు వయోవృద్ధులకు ఏర్పాటు చేయబోతున్న వీల్ చైర్స్ పై జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి వరలక్ష్మి సిడిపిఒ లతో సంబంధిత ఎన్నికల సహాయ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన పోలింగ్ ను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రాల వారీగా 348 లోకేషన్ లలో వినియోగించేందుకు పాఠశాలల్లో వీల్ చైర్స్ అందుబాటులో ఉంచుతామన్నారు. ముందుగా ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్ చైర్స్ తో ట్రైల్ రన్ నిర్వహించాలని అధికారులను ఆ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని వరలక్ష్మి తాసిల్దార్ అశోక్ కుమార్ సిడిపిఒలు శిరీష డెబోరా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడాలా.. వెళ్లిపోవాలా..?

ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ అసహనం

నవతెలంగాణ-తొర్రూరు



ఎవర్రా వాడు.. బుద్ధి లేదు.. ఔలాగానివా.. మాట్లాడాలా.. ? వెళ్లిపోవాలా..? అని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు బీఆర్ఎస్ కార్య కర్తలపై విరుచు కుపడ్డారు. మంగళ వారం పాలకుర్తి నియోజ కవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అధ్యక్షతన తొర్రూరులో ప్రజా ఆశీర్వాద సభ జరిగింది. ఈసమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగిస్తున్న సమయంలో కార్యకర్తలు కేరింతల కొడుతూ ఈలలు వేశారు. దీంతో ముఖ్యమంత్రి కేసీఆర్ అసహనానికి గురై పైవిధంగా అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతున్నంత సేపు కార్యకర్తలు కేరింతలు కొడుతూ ఈలలు వేశారు. మళ్లీ ఒక కార్యకర్త ఈల వేయడంతో కెసిఆర్ సహనం కోల్పోయారు. అరే వాన్ని పక్కకు తీసుకుపోండయ్యా అనడంతో పక్కనే ఉన్న అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు జోక్యంతో కార్యకర్తలు సద్దుమనిగారు. ఏది ఏమైనా ముఖ్యమంత్రి కేసీఆర్ అలా మాట్లాడం ఆయన స్థాయికి తగదని పలువురు బీఆర్ఎస్ నేతలు, ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు. ప్రతిపక్షాలు బహిరంగంగానే విమర్శిస్తున్నాయి. ఓడిపోతామని తెలుసో ఏమో అందుకే అలా మాట్లాడుతున్నాడని ప్రతిపక్షాలు అంటున్నాయి.

కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్.. 150 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక



పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియనాయక్

నవతెలంగాణ-బయ్యారం

సార్వత్రిక ఎన్నికలలో భాగంగా మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భానోత్ హరిప్రియ నాయక్ ఇల్లందు మండలంలోని ధనియాలపాడులో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బయ్యారం మండలంలోని రామ చంద్రా పురం గ్రామపంచాయతీకి చెందిన సింగారం, పందిపాడు, వెంకటాపురం గ్రామ పంచాయతీకి చెందిన నరసాపురం, కొత్త గుంపు, లక్ష్మీపురం, టేకుల గూడెం నుంచి 3 వార్డు సభ్యులు సభ్యులు, కాంగ్రెస్ కి చెందిన 150 కుటుంబాల వారు స్వచ్ఛందంగా ఇల్లందు మండలం ధనియాలపాడుకు వెళ్లి మండల అధ్యక్షుడు తాత గణేష్ అధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని హరిప్రియ నాయక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన వారిని గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా హరిప్రియ నాయక్ మాట్లాడుతూ ఎప్పుడో ఒకసారి మన ఊరికి వచ్చి వెళ్లే వాళ్ళు కావాలా, నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందించే బీఆర్ఎస్ పార్టీ కావాలా అని అన్నారు. ఎన్నికల ప్రచార నిమిత్తం మండల పరిధిలోని గ్రామ పంచాయతీలకు విచ్చేసిన తనకు అపూర్వ స్వాగతం పలికిన గ్రామస్థులకు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గం పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొ క్కటిగా పూర్తి చేయడం జరిగిందని తెలియజేశారు. ఇంకా కొన్ని సమస్యలు ఉన్నప్పటికీ వాటిని కూడా పరిష్కరింప చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే మన తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ మేనిఫెస్టో ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని కావున నవంబర్ 30వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధితో పాటు మీ మీ గ్రామ పంచాయతీల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. పార్టీలో చేరిన వార్డు సభ్యులు రామచంద్రపురం వార్డ్ మెంబరు మాలోత్ శారద, వెంకటాపురం వార్డు మెంబరు సనప వెంకటేశ్వర్లు, లక్ష్మీపురం సనప నరేష్ తదితరులు ఉన్నారు.

ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం: కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినీఝాన్సీరెడ్డి

గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్రంలో నెల రోజుల్లో ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, అప్పుడే పేదవారి కళ్లల్లో సంతోషం కనిపిస్తు౦దని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మామిండ్ల యశస్వినిఝాన్సీరెడ్డి అన్నారు. మండలంలోని పోచంపల్లి, పడమటి తండా, రాజామాన్ సింగ్ తండా, అవుతాపురం, ఉప్పెర గూడెం గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. అంతకు ముందు ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డప్పు చప్పుల్లు, కోలాటాలు, బతుకమ్మ లతో ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా పాలన సాగించిన కేసీఆర్ సర్కార్‌పై ప్రజల విశ్వాసం సన్నగిల్లిందని ఎన్ని



కల్లో బీఆర్ఎస్ కు తగిన గుణపాఠం తప్పదన్నారు. రాష్ట్రంతో పాటుగా పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జైత్ర యాత్ర మొదలైందని, కాంగ్రెస్ నాయకులు ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. అమరవీరుల త్యాగాల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం, కేవలం కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందీ అయిందని విమర్శించారు. రాబోయే 15 రోజులు నాకోసం కష్టపడండి, వచ్చే ఐదు సంవత్సరాలు మీకోసం కష్టపడతానని చెప్పారు. ఎమ్మెల్యేగా నేను గెలిచిన తర్వాత నాకు వచ్చే జీతానికి కూడా పాలకుర్తి నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసం ఉపయోగిస్తానని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, సీనియర్ నాయకులు ముత్తినేని సోమేశ్వర్ రావు, కేలిరెడ్డి నిరంజన్ రెడ్డి, నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు, మాజీ జెడ్పీటీసీ జాటోత్ కమలాకర్ నాయక్, మండల యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్, తొటకూరి శ్రీనివాస్ యాదవ్, జగ్గా నాయక్, బానోత్ చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు రంగు మురళి, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్ గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు చిలుక దేవేంద్ర, పన్నీరు వేణు, ఒరుగంటి సతీష్, అనపురం వినోద్, యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, స్వామి, గద్దల ఉప్పలయ్య, కందుల యాకరాజు, చిలుక సంపత్, ఒరుగంటి చంద్రమౌళి, సుంకరి రమేష్, చెరుకు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో మున్సిపాలిటీ నిధులు గోల్ మాల్: ఎమ్మెల్యే అభ్యర్థి రామచంద్రనాయక్

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మున్సిపాలిటీలో అభివృద్ధి పేరుతో రూ.కోట్ల నిధులను చైర్మన్, వైస్ చైర్మన్ లకు తెలియకుండానే కాజేశారని డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఆరోపించారు. మంగళవారం మరిపెడ లో రెడ్డి, ముదిరాజ్, దళిత సామాజిక వర్గం వర్గానికి చెందిన కొంతమంది బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. అనంతరం జరిగిన సభలలో ఆయన మాట్లాడుతూ 2018 సంవత్సరంలో రూ.10 కోట్ల నిధులు, 2022లో రూ.20 కోట్ల నిధులు వచ్చినట్లు సమాచారం ఉందని తెలిపారు. చైర్మన్ వైస్ చైర్మన్లు మంచివారే అయినప్పటికీ పాపం వారికి తెలియకుండానే ఆ నిధులను దారి మళ్లించినట్లు ఆయన ఆరోపించారు. అభివృద్ధి పేరుతో అవినీతి జరిగిందని దీని వెనకాల షాడో ఎమ్మెల్యే ఉన్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేకు మరొకరు బినామీ ఉన్నారని ఆరోపించారు. ఈ మున్సిపాలిటీకి సంబంధం లేని వారు మున్సిపాలిటీపై పెత్తనం కొనసాగిస్తున్నారని విమర్శించారు. అత్యధిక జనాభా గలిగిన మరిపెడ దళిత కాలనీకి దళిత బంధు సక్రమంగా అందలేదని, అందులో తమ దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అమలు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ కు డోర్నకల్ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసి ఆమెకు కానుకగా ఇవ్వాలని కోరారు. భారీ మెజార్టీతో గెలిపించాలని రామచంద్రనాయక్ కార్యకర్తలను కోరారు. అనంతరం మండలంలోని ఎడ్జర్ల, గుర్రపు తండా, లచ్య తండా, ధర్మారం, పురుషోత్తమాయగూడెం, దారవత్ తండ, అమతండా, గాలివారిగూడెం, అబ్బాయి పాలెం, తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గంది బాబు, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, అబ్బాయి పాలెం ఎంపీటీసీ బుజ్జి బద్దు నాయక్ ,మాజీ ఎంపీటీసీలు గంధసిరి అంబరీష, అండమ్మ, కృష్ణమూర్తి, జిల్లా నాయకులు రవి నాయక్, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, అప్సర్ పాష, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు గుండగాని వేణు,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు బి.రవి కిరణ్, తదితరులు ఉన్నారు.

డోర్నకల్ అభ్యర్థి రామచంద్రనాయక్ గెలుపుకై ఇంటింటికి ప్రచారం

నవతెలంగాణ-చిన్నగూడూరు



కాంగ్రెస్ గ్యారంటీ కార్డును ప్రతి ఇంటికి చేరేలా కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిక్కునాయక్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పగిడిపల్లి శివారు బాపూజీ తండాలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రామచంద్రనాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించే విధంగా 15 రోజులు ప్రతి ఒక్కరు సమన్వయంతో సైనికుల్లా కృషి చేయాలని కోరారు. ఇచ్చిన హామీలను అమలు చేసే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు ఒక అవకాశం ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారని అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు సుధాకర్, యాకన్న, కృష్ణ, మల్లేష్, వినోద్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
బుధవారం | నవంబర్ 15, 2023 | www.navatelangana.com

ప్రజా వ్యతిరేకతే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తుంది



నవతెలంగాణ- కాటారం

గత పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను మార్చిన అందువల్లే వారిలో ఉన్న వ్యతిరేకత కారణంగా ఈసారి కాంగ్రెస్ పార్టీ పక్కా గెలుస్తుందని కాటారం మండల అధ్యక్షులు వేమునూరీ ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని అంకుశ పూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాల కరపత్రాలను ఇంటింటికి పంచుతూ ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు. చేయి గుర్తుకు ఓటు వేసి శ్రీధర్ బాబుని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాతారం మహిళా మండల అధ్యక్షురాలు ఎంపిటిసి జాడి మహేశ్వరి రమేష్, మాజీ జెడ్పిటిసి ఆంగోత్ సుగుణ, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు కొట్టె ప్రభాకర్, తదితరులు ఉన్నారు.



బీఆర్ఎస్ సర్కార్‌లోనే ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

బీఆర్ఎస్ సర్కారులోనే ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు వచ్చాయని మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సతి మంథని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మదుకర్ కారు గుర్తుకు ఓటు ఓసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంగళవారం చైతన్య పూరి,శ్రీరామ కాలనీల్లో ఇంటింటా ప్రచారం విస్తతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ పరిపాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి తిరుగుతూ మహిళలకు బొట్టు పెడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనీఫెస్టో పథకాలు, పుట్ట మధూకర్ చేసిన అభివద్ది సేవలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఆనాడు పుట్ట మధూకర్‌ను ఆదరించి ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే ఎంతో అభివద్ది చేశారని, తన తల్లిపేరున స్థాపించిన పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా అనేక సేవలు అందించారన్నారు. ఎన్నికలు వచ్చాయని అధికారం పదవుల కోసం ఆరు అబద్దపు పథకాలతో మన ముందుకు వస్తున్నారని, ఐదేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ఏమీ చేయనోళ్లు ఆరు పథకాలు ఎలా అమలు చేస్తారని ఆమె ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు అవుతాయనే విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ మూడోసారి రావడం ఖాయమని, మంథనిలో సైతం కారు గుర్తుకు ఓటు వేసి మీ బిడ్డగా పుట్ట మధూకర్‌ను ఆదరించి ఆశీర్వదించాలని ఆమె కోరారు.

మండలంలో ఉన్న బీసీ కుల సంఘాలు ఒకటిగా కలిసి ఉండి మన ఓటు మన సీటు రాజ్యాధికారం రావాలంటే మంథని నియోజక వర్గంలో బిసి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మదుకర్ ను గెలిపించాలని బిసి సంఘాల నాయకులు విస్తతంగా ప్రచారం నిర్వహించారు. మంగళవారం మండలంలోని రుద్రారం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు బీసీ కులస్తులకు అభివద్ది జరగాలంటే రాజకీయాల్లో అధికారం రావాలంటే ప్రజలు ఓట్లు వేస్తే గెలిస్తే హైదరాబాద్లో ఉండే నాయకుడు కావాలా ఈ ప్రాంతం అభివద్ది జరగాలంటే నిత్యం అందుబాటులో ఉండే ప్రజలే నా కుటుంబ సభ్యులను అనుకునే నాయకుడు బీసీల ఆశాజ్యోతి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ మీ అమూల్యమైన కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంఘం నాయకులు విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి అనిపెద్ది రాంబాబు, వడ్డెర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా కుమార్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పుసాల బి రవి,విశ్వ బ్రహ్మిన సంఘం జిల్లా నాయకులు బ్రహ్మ చారి, కేశవ చారి పాల్గొన్నారు.

శ్రీధర్‌బాబు భారీ మెజార్టీతో గెలువాలని ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిపేస్టో చైర్మన్,మంథని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీదర్ బాబు మంథని ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలువాలని మంగళవారం మండలంలో కొండంపేట గ్రామంలోని శ్రీఆంజనేయ దేవాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలోమండల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులురాలు కొండ రాజమ్మ,కొండంపేట ఎంపీటీసీ సభ్యురాలు ఏనుగు నాగరాణి లక్ష్మి నారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు శెనిగరం శ్రీకాంత్, యూత్ నాయకులు శెనిగరం సంతోష్,శెనిగరం రమేష్,నాయకులు రాజేశ్వర్ రావు, ఇరుకు పోచయ్య, కొడారి చినమ్మళ్ళు,పోటు ప్రభాకర్ రెడ్డి,శెనిగరం రాజయ్య, కొలకాని సమ్మయ్య, కొలకాని సారయ్య, లక్ష్మణ్, జేకు ముత్తయ్య,ఏనుగు తిరుపతి,తోడే కేశవ రెడ్డి, శెనిగరం వెంకటయ్య పాల్గొన్నారు.



కళ్ల ముందే కేసీఆర్ పథకాలు

అబద్దాలతో అధికారంలోకి రావాలని చూస్తున్న కాంగ్రెస్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్రంలో కొన్నేళ్లుగా ఏలిన కాంగ్రెస్సోళ్లు ఏమీ చేయకుండా మళ్లీ ఈ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వాలని అడుగడం సరికాదని, అవకాశం ఇస్తే ఏం చేస్తారని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ వారం మండలంలోని అన్‌సాన్‌పల్లి, నాచారం, మల్లంపల్లి, రుద్రారం, సుభాష్‌నగర్, ఎడ్ల పల్లి, కొండంపేట, ఇప్పలపల్లి,శాలపల్లి, వల్లెంకుంట గ్రామాల్లో జిల్లా చైర్పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎన్నికల మేనీఫెస్టోతో పాటు తన సొంత మానీఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు అధికారంలో ఉండి ఏమీ చేయనోల్లు మళ్లీ అధికారం కోసం ఆరాటపడుతున్నారని, గతంలో ఆ పార్టీ ఏమీ చేయలేదనే ఆలోచన ప్రజలు చేయరని ఓట్ల కోసం మళ్లీ వస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఓట్ల కోసం ఆరు అబద్దాల పథకాలను చెప్తున్న ఎమ్మెల్యే ఎమ్మెల్యేగా గెలిస్తే ఈ ప్రాంత ప్రజలకు తనవంతుగా ఏం చేస్తడో చెప్తలేదని విమర్శించారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నాలుగేండ్లలో అనేక అభివద్ది పనులు చేశానని, ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకాలను మీ గడపకు చేర్చానని అన్నారు. ఆనాడు మండలంలో జరిగిన అభివద్ది అంతా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరిగాయే తప్ప అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, అప్పటి ఎమ్మెల్యే ఏమీ చేయలేదని ఆయన గుర్తు చేశారు. మళ్లీ అధికారంలోకి రావాలని అబద్దాలతో ముందుకు వస్తున్నారని, ఈనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ముందుచూపుతో ప్రవేశపెట్టినపథకాలను దుబారా అంటున్నారని అన్నారు, అబద్దాలకు చిరునా మా కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ఈనాడు సీఎం కేసీఆర్ రెండువేలు,మూడు వేల పించన్ ఇస్తుంటే మేమూ ఇస్తామంటూ మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు ఆనాడు పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు రూ.200 పించన్‌ను ఒక్క రూపాయి కూడా పెంచ లేదని, ఆనాడు పెంచని వాళ్లు ఈనాడు వేలకువేలు ఇస్తామంటే ప్రజలు ఎలా నమ్ముతారని ఆయన అన్నారు. కసీఆర్ ప్రవేశపెట్టే ప్రతి పథకానికి గ్యారెంటీ ఉంటుందన్నారు. ఈనాడు బీఆర్ఎస్ మేనీఫెస్టోలో పొందుపర్చిన ప్రతి పథకం ఎంతో అద్భుతమైనవని, ప్రతి కుటుంబానికి భరోసా ఇచ్చేవని ఆయన అన్నారు. ఈ ప్రాంత అభివద్ది, ప్రజల సంక్షేమం కోరే తనను ఆదరించి ఆశీర్వదించాలని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. తాను ఇచ్చిన మాటను ఏనాడు తప్పలేదని, మాటకు కట్టుబడి పని చేస్తానని, అబద్దాలు నమ్మి మోసపోకుండా మీ బిడ్డగా ఆశీర్వదించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు, పిఏసిఎస్ చైర్మన్ రామారావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాఘవ రెడ్డి,మంథని మార్కెట్ వైస్ చైర్మన్ పుట్టపాక శ్రీనివాస్, సర్పంచ్ కాశాని రామయ్య, నాయకులు కర్రు నాగయ్య, యదగిరిరావు, తాజొద్దీన్, ప్రకాష్ రావు,అజ్మీరా సమ్మయ్య, శ్రీషెలం పాల్గొన్నారు.



కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు

జెడ్పీటీసీ గొర్రె సాగర్.

నవతెలంగాణ-చిట్యాల

ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి మాటలు నమ్మి మోసపోవద్దని, ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే గండ్ర వెంకరమణారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని జెడ్పిటిసి గొర్రెసాగర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని నైన్ పాక గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన అభివద్ది, తెలంగాణలోని సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ.బిఆర్ఎస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా తెల్ల రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ, ప్రతి ఇంటికి ఐదు లక్షల కేసీఆర్ బీమా,పెన్షన్లు,రైతు బందు పెంపు వంటి పథకాలను



పొందుపరిచారని గుర్తు చేశారు. మహిళలకు నగదు చేకూర్చడానికి సీఎం కెసిఆర్ సౌభాగ్య లక్ష్మి పథకాన్ని తీసుకువస్తున్నారని స్పష్టం చేశారు.రాబోయే ఐదు సంవత్సరాల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక బద్దంగా ముందుకు వెళుతుందని, ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు తొట్ల లక్ష్మి ఐలయ్య, ఎంపిటిసి కట్టేకొల్ల రమేష్ ,కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జోరుగా కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని అడ్వాలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీదర్ బాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆరు గ్యారెంటీ కార్డులతో గడప గడపకు మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తతంగా ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, కిషన్ నాయక్, సర్పంచ్ రాజు నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ కార్యదర్శి రాహుల్, గ్రామశాఖ అధ్యక్షుడు అజ్మీరా రాజు, చంద్రు నాయక్,శ్రీనివాస్, మహేష్, రవి, పొచయ్య సంపత్ పాల్గొన్నారు.

మహాదేవ్‌పూర్ : మహాదేవపూర్, పలిమెల మండలాల్లో దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను విస్తత ప్రచారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లెళ్ళ నాగరాజు, కొయ్యల సత్యం, నల్లబూగ ధర్మయ్య,మోతె సమ్మయ్య పాల్గొన్నారు.

కలిసికట్టుగా పని చేద్దాం.. కార్మిక సమస్యలు పరిష్కరిద్దాం..

ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

భూపాలపల్లిలో గండ్ర సత్తన్న గెలవబోతున్నారు

వైయస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎన్నికల్లో భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్తన్నకు పూర్తి మద్దతునిచ్చి, భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ కు అనుకూల పవనాలు ఉన్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, వైయస్ఆర్టిపి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ, సిపిఐ, వైఎస్ఆర్టీపి ముఖ్య నాయకులతో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ కార్మిక సమస్యలను కేసీఆర్ బీజేపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని ట్రేడ్ యూనియన్ లను నిర్వీర్యం చేశారని కార్మిక సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ వ్యవహరిస్తున్నారని కార్మిక సమస్యలు ఇప్పటివరకు పరిష్కారం కాలేదని గుడిసె వాసులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉండాలని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, వైయస్ఆర్టిపి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ లతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈ



ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేసి కార్మికుల సమస్యలు పరిష్కరిద్దామని అన్నారు. బీఆరెస్‌కు ఓటు వేస్తే అది బీజేపీకి వేసినట్లేనన్నారు. తెలంగాణ ఉద్యమం పేరుతో అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ తెలంగాణ ద్రోహులను పక్కన పెట్టుకున్నారని, కేసీఆర్ కేబినెట్ అంతా తెలంగాణ ద్రోహలతో నిండిపోయిందనని వారు ఎద్దేవా చేశారు. ప్రాజెక్టుల పునాదులు కదిలిపోతుంటే బీఆరెస్ నేతల ఫామ్ హౌజ్‌లు కమిషన్లతో దోచుకున్న డబ్బులతో నిండిపోతున్నాయని ఆరోపించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, టిపిసిసి సభ్యుడు చల్లూరి మధు, మాజీ టీపీసీసీ సభ్యుడు చల్లూరి సమ్మయ్య, జిల్లా నాయకుడు బుర్ర కొమురయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, పట్టణ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, కురిమిళ్ళ శ్రీనివాస్, ఉడుత సరోజన ,రాజమల్లు, ముఖ్య నాయకులు క్యాతరాజు సాంబమూర్తి, కొరిమి సుగుణ పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రము లో బి ఆర్ ఎస్ మంథని నియోజక వర్గం సీనియర్ నాయకులు అన్కరి ప్రకాష్ గారి ఆధ్వర్యంలో .మంగళవారం 179 బూత్ ఇన్చార్జిలు కో ఆప్షన్ సభ్యులు మసూద్ అలి, 180 బూత్ ఇన్చార్జి ఐలయ్య మరియు స్థానిక నాయకులతో కలిసి బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ గారి కి మద్దతుగా దుబ్బగుడెం లో గడప గడపకు బి ఆర్ ఎస్ మ్యానిఫెస్టో పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అబద్దపు వాగ్దానాలకు మోసపోవద్దన్నారు.

నవతెలంగాణ
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
బుధవారం | నవంబర్ 15, 2023 | www.navatelangana.com

కోటగుళ్ళ అభివృద్ధికి ప్రతిపాదనలు

రాష్ట్ర పురవస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాములు నాయక్

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో కాకతీయులు నిర్మించిన శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళు, రెడ్డి గుడుల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాములు నాయక్ అన్నారు. మంగళవారం ఆయన కోటగుళ్ల సముదాయాన్ని రెడ్డి గుడులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కాకతీయులు నిర్మించిన ఆలయాలను పరిశీలించి వాటి అభివద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఆలయాల పునరుద్ధరణకు నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి అందజేస్తామన్నారు.



ఆయన వెంట వరంగల్ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్ ఉన్నారు.

బాలల హక్కులను పరిరక్షణ అందరి బాధ్యత

నవతెలంగాణ - ములుగు



బాలల హక్కులను పరిరక్షించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందనీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పివిపి లలిత శివ జ్యోతి అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, ములుగు ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ములుగు లో బాలల దినోత్సవము ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పివిపి లలిత శివ జ్యోతి పాల్గొని మాట్లాడుతూ 14 సంవత్సరాల లోపు బాలలను పనికి పంపకుండా బడికి మాత్రమే పంపించాలని తెలిపారు.బాలల హక్కులకు భంగం కలిగించకుండా, బాలలను క్రమశిక్షణగా, స్వేచ్ఛగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి టి మాధవి, జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, మేకల మహేందర్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్, బానోత్ స్వామి దాస్ డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్, న్యాయవాదులు డి.రాంసింగ్, కె. స్వాతి సిడిపిఓ, ములుగు, ఓంకార్ డిసిపిఓ ములుగ, ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ లు బద్దం సుదర్శన్ రెడ్డి, అర్శం రాజు, గుల్లపెల్లి సాంబయ్య, పాఠశాలల హెడ్మాస్టర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి బాలలే సమాజం భవిష్యత్తుకు పునాదులు

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



నేటి బాలలే సమాజం భవిష్యత్తు కు పునాదులు అని,ఏ దేశ నాగరికత లోనైనా సమాజాం యొక్క భవిష్యత్తు పిల్లలే అని, బాల బాలికలను కాపాడుకోవడం ద్వారా బంగారు భవిష్యత్తును నిర్మాణం చేసుకోవచ్చని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో జరిగిన కార్ర్యక్రమంలో జడ్జి హాజరై మాట్లాడుతూ బాల బాలికలకు రాజ్యాంగం కల్పించిన హక్కులలో విద్య హక్కు చట్టం ఉందని, తద్వారా ఉచిత, నిర్బంధ విద్య అందించబడుతుందని అన్నారు. అనంతరం జిల్లా జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామ చంద్రా రావు మాట్లాడుతూ బాల బాలికలు తమ తమ ఇండ్లల్లో తల్లిదండ్రుల కంటే కూడా పాఠశాలల్లో గురువుల దగ్గరనే ఎక్కువ సమయాన్ని గడుపుతారని అన్నారు. పిల్లల భవిష్యత్తును రూపుదిద్దడంలో గురువుల పాత్ర చాలా ముఖ్యమయినది మరియు గౌరవ ప్రధమయినదని అన్నారు. బాల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జడ్జిల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఏదులాపురం శ్రీనివాస్ , స్కూల్ ప్రిన్సిపాల్ రజిత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రమణారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ప్రజా నాయకుడు వెంకటరమణారెడ్డి అధిక మెజారిటీతో గెలిపించాలని గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ కోరారు. భూపాల పల్లి మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో స్థానిక కౌన్సిలర్స్, వార్డ్ అధ్యక్షులు, బి.ఆర్.ఎస్ ముఖ్య నాయకులు బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి కారు గుర్తుపై ఓటు వేయాలని జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్న గ్రామంగా ఉన్న భూపాలపల్లి ని నగర పంచాయతీగా, పురపాలక సంఘంగా , జిల్లా కేంద్రంగా అభివద్ధి చేసిన ఘనత గండ్ర వెంకట రమణారెడ్డిదేనన్నారు. ఈ కార్యక్రమంల్లో మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి

ప్రజా ఆశీర్వాద యాత్రలో ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమణా రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో పాటు భూపాలపల్లి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను చూసి ఆదరించాలని బి ఆర్ ఎస్ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు.మంగళవారం మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి భూపాలపల్లి మండలం అటవీ గ్రామాలలో కమలాపూర్, రాంపూర్ గ్రామంలో ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొని ప్రజలను ఓట్లు అభ్యర్దించారు.కమలపూర్ ప్రధాన రహదారి నుంచి మహిళ కొలటాల అపూర్వ స్వాగతలతో గ్రామ నడిబొడ్డు వరకు భారీ ర్యాలీగా వచ్చారు.ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి రాష్ట్రంలో మూడు గంటల కరెంటు సరిపోతుందని అనడం వ్యవసాయం మీద అతనికి అవగాహన లేదని తెలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మూడు గంటల కరెంటు కావాలా తెలంగాణలో 24 గంటల కరెంటు కావాలా ప్రజల వారికి బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు ఇచ్చి పెట్టుబడి కోసం రైతుబంధు ఇచ్చి ఆదుకుంటున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని రైతు రాజ్య స్థాపన పునరావతం కావాలి అంటే మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీకి పట్టం కట్టాలన్నారు. చేసిన అభివద్ధి సంక్షేమం కొనసా గాలంటే కేసీఆర్ నాయకత్వాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు బలపరచాలని కోరారు. అటవీ గ్రామాల్లో సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న పొడుభూముల కు హక్కుపత్రాలు ఇప్పించాను, గిరి వికాస పథకం కింద గిరిజన వ్యవసాయ ఆధారిత భూములకి బోర్లను వేయించడం జరిగిందని, అట్లాగే భూపాలపల్లి నియోజకవర్గమే కుటుంబంగా భావించి నిరంతరం ప్రజల మధ్యలో ఉంటు అనేక అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేశానని మళ్లీ ఒకసారి అవకాశం ఇచ్చి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని రమణారెడ్డి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్ పర్సన్ కల్లపు శోభ రఘుపతిరావు, ఎంపీపీ మందల లావణ్య విద్యాసాగర్ రెడ్డి, స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు









నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హైస్కూల్లో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థుల సాంస్కతిక కార్యక్రకమాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ భానుచందర్, ప్రిన్సిపాల్ స్రవంతి, డైరెక్టర్ రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రొబేల్ మోడల్ హై స్కూల్‌లో....

మండల కేంద్రంలోని ప్రొబేల్ మోడల్ పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ కష్ణ కరస్పాండెంట్ పబ్బ శివశంకర్, డైరెక్టర్లు యాదగిరి, జగన్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.

ఎంజీఎం హైస్కూల్‌లో...

మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ లోని ఎంజీఎం హైస్కూల్ లో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు జాతీయ నాయకుల వివిధ వేషధారణలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ సరైన విద్యతో మాత్రమే మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చు అన్నారు. విద్యతోపాటు మంచి విలువలను నేర్పాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

గోవిందరావుపేట : మండలంలోని పస్రా గ్రామంలోని సెయింట్ మేరీ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ స్టీఫెన రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టీఫెన్ రెడ్డి మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి పౌరులని, పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్ది దేశ ప్రగతిలో పాలుపంచుకునేలా తయారు చేస్తామని అన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

ప్రాజెక్ట్ నగర్‌లో ...

మండలంలోని ప్రాజెక్టు నగర్ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆయన సేవలు కొనియాడారు. అనంతరం బాలల దినోత్సవం విశిష్టతను ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ వివరించారు.

కాటారం : మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి స్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థుల ఫ్యాషన్ పరేడ్, సాంస్కతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు ప్రిన్సిపాల్ కషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి : వైద్యాధికారి సుమలత

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటిడిఏ



మహిళలు ప్రాథమిక కేంద్రాలకు వచ్చి వారి ఆరోగ్య పరిస్థితిని తెలిపి సరయగు సమయములో మందులు వాడినట్లయితే అన్ని రోగాలు నయమవుతాయని రొయ్యూరు పరిధి ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి సుమలత తెలిపారు. మండలకేంద్రంలో మంగళవారం ఆకులవారి గణపురం మూడవ సబ్ సెంటర్ నందు ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని చేపట్టారు సందర్భంగా సుమలత హాజరై కొంతమంది అనారోగ్యంగా ఉన్న మహిళల రక్త నమూనాలను సేకరించి టిడి హబ్ కు పంపించారు. అనంతరం మహిళల్లో సాధారణంగా వ్యాప్తి చెందే ఎనిమిది రకాల వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. మహిళలు ఏదైనా రోగానికి గురైతే భయపడవద్దన్నారు. వైద్యులకు అనారోగ్య విషయాన్ని పూర్తిగా తెలియపరిస్తే మంచి వైద్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశా లు పాల్గొన్నారు.

మొక్కల సర్వైవల్‌ను ఎంపీడీఓ పరిశీలన

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ హరితహారం కింద నాటిన మొక్కల సర్వైవల్‌ను మంగళ వారం ఎంపీడీవో రవీంద్రనాథ్ పరిశీలించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శితో మొక్కలకు ప్రతివారం గ్రామపం చాయతీ ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా నీటిని పట్టించాలని సూచించారు. మొక్కల సంరక్షణకు వాచర్లను ఏర్పాటు చేసి 100 శాతం మొక్కలు సంరక్షించాలని అన్నారు. అనంతరం. తాసిల్దార్ లక్ష్మి రాజయ్యతో కలిసి మండలంలోని వివిధ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, వసతులు తదితరవి పరిశీలించారు. వారి వెంట ఉపాధి హామీ ఎపిఓ రమేష్, మహదేవపూర్ పంచాయతీ కార్యదర్శి సమ్మయ్య తదితరులు ఉన్నారు.

ఎర్రజెండా నాయకున్ని అసెంబ్లీకి పంపండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి

నవతెలంగాణ-వెంకటాపురం



ప్రజల గొంతుక ఎర్రజెండా నాయకుడు భద్రాచలం అసెంబ్లీ సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్యను అసెంబ్లీకి పంపాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి కోరారు. స్థానికంగా ఆయన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. మండల కేంద్రంలో ఉన్న గ్రామంలో రోడ్డు, డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ నాయకులు చిట్టెం ఆదినారాయణ ,అంబేద్కర్ నగర్ క శాఖ కార్యదర్శి కోకిల మాణిక్యం, పార్టీ సభ్యులు సంద్ర సమ్మయ్య, కోగిల రమేష్, కోగిల కోకిల ముతేష్, వావిలాల మోహన్, బంటు నరసింహారావు ఇల్లందుల సంజీవ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన రమణారెడ్డిని చిత్తుగా ఓడించాలి

భూపాలపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-రేగొండ



గత అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొంది అనంతరం టిఆర్ఎస్లోకి చేరి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణ రెడ్డికి ఎన్నికల్లో ప్రజలు ఓటుతో చిత్తుచిత్తుగా ఓడించాలని కాంగ్రెస్ భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం గోరి కొత్తపల్లి మండలంలోని గాంధీనగర్, నిజాంపల్లి, గోరుకొత్తపల్లి, జంషెడ్ బెగ్ పేట గ్రామాలలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా దీవన యాత్ర నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయా గ్రామాల్లో గడపగడపకు తిరుగుతూ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం గ్రామాలలోని కార్నర్ మీటింగ్లో భాగంగా మాట్లాడుతూ రాష్ట్రంలో దొరల పాలన నడుస్తుందని ఈ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుతో గడిలా పాలను కులగోట్టాలని అన్నారు. నోట్ల కట్టలతో మీ వద్దకు వస్తున్న నాయకులను ఎక్కడికి అక్కడ నిలదీయాలని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న నాయకుల భరతం పడతానని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు 108 లాగా ఉంటూ తమ కష్టసుఖాలను ఉంటున్నానని, ఒకసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే నియోజకవర్గం అభివద్ధి చేసి చూపిస్తానని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాల్లో టిఆర్ఎస్ చేసిన అభివద్ధి శూన్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్టిపి జిల్లా అధ్యక్షులు అప్ప%శీ% కిషన్, సూరం వీరేందర్ పున్నం రవి పట్టేమ్ శంకర్ కొలెపాక సాంబయ్య మేకల బిక్షపతి బండారి దేవేందర్, బొట్ల మధుసూదన్, బోయిని వినోద్ సుధనబోయిన ఓం ప్రకాష్, పొన్నగంటి బ్రహ్మం, ఓడ్డల రాజు, పత్తి తిరుపతి, బానోతు రవీందర్, చిగురుమామిడి కుమారస్వామి, ముడతనపల్లి శంకర్, అల్లం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



100 డేస్ ప్రోగ్రాంను సక్రమంగా నిర్వహించాలి

డీటీడీఓ పోచం

నవతెలంగాణ-గోవిందరావుపేట

100 డేస్ ప్రోగ్రాంలో సక్రమంగా నిర్వహించాలని ఎటునాగారం డిటిడిఓ పోచం అన్నారు. మంగళవారం మండలంలోని కర్లపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలను డీటీడీఓ పోచం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోచం మాట్లాడుతూ పాఠశాలలోని 10వ, తరగతి విద్యార్థుల 100డేస్ ప్రోగ్రాం సక్రమంగా నిర్వహించి ప్రతి సబ్జెక్టులో ఉత్తమ ఫలితాలు అందేలా కృషి చేయాలన్నారు. రానున్న పరీక్షలు మీ లక్ష్యాలను నిర్ధేషిస్తాయన్నారు. ప్రతి ఉపాధ్యాయునివద్ద లేసన్ ప్లాన్, టీచర్ డైరీ ఉండాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని వార్డెన్ బి బాలుకు సూచించారు. 9వ,తరగతి,4వ,తరగతి పిల్లలను ఇంగ్లీష్ చదివించారు. ప్రదానోపాధ్యాయులు కల్తీ శ్రీనివాస్‌తో ప్రతి రోజూ విద్యార్థుల చూచిరత కాపీలను చూసి మంచిగా రాసే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. తదుపరి పరీక్షల గ్రేడ్,స్టూడెంట్స్ రిజిస్టర్స్, ఉపాధ్యాయుల రిజిస్టర్‌లు పరిశీలించారు. విద్యార్థుల హాజరుశాతం పెంచి పాఠశాల ప్రగతికి తోడ్పడాలని తెలిపారు.

ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా పనిచేయాలి

పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా పనిచేయాలని డిడి(టిడబ్ల్యూ) పోచం అన్నారు. మంగళవారం మండలంలోని ప్రాజెక్టు నగర్ గ్రామంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పదవ తరగతి వందరోజుల ప్రోగ్రాం పై ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ నువివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి విద్యార్థుల శక్తిసామర్థ్యాలను పరీక్షించారు. పాఠశాలలోని ఆర్వో ప్లాంట్, వంటగదిని పరిశీలించడంతోపాటు విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని వార్డెన్ సాంబయ్యకు సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై విద్యార్థులకు తగు సలహాలు సూచనలు చేశారు. పలువురు ఉపాధ్యాయులను కూడా వారు బోధిస్తున్న తీరును అడిగి తెలుసుకుని ఆయా సబ్జెక్టులలో విద్యార్థుల ప్రతిభను అడిగి పరీక్షించారు.



పూర్వ విద్యార్థుల ప్రోత్సాహకాలు

నవతెలంగాణ-వెంకటాపురం

జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఈ ఏడాది జరిగిన 10వ తరగతి పరీక్షల్లో పాఠశాల టాపర్‌గా నిలిచిన డెక్క ధరణి, యోగిలకు మంగళవారం బాలల దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అదే పాఠశాలలో 1988-89 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ప్రోత్సాహకాలు అందజేశారు. ఇదే పాఠశాలలో విద్యనభ్యసించి హైదరాబాద్ లో సిటీ కాలేజిలో అసిస్టెంట్ ప్రొఫేసర్ గా విధులు నిర్వహిస్తున్న చిన్ని కృష్ణ చేయూతనందించారు. పదవ తరగతి పరీక్షల్లో ప్రథమ ర్యాంకు సాధించిన డెక్క ధరని, ద్వితీయ ర్యాంక్ సాధించిన యోగికి ఒక్కొక్కరికి రూ.10,000 అందజేశారు. ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించి మండల కేంద్రంలోని ఓప్రయివేటు పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తున్న బొడిస్తున్న శ్రీదేవి తన తల్లి జానకమ్మ జ్ఞాపకార్థం రూ.5,000 అందజేశారు. ఈ సందర్భంగా ప్రదోనోపాధ్యాయులు జీవివి సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో పోటీ తత్వం పెంచేందుకు ఈ ప్రోత్సాహకాలు ఉపయోగ పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్, శ్రీనివాస్‌రావు, జయరాజ్, పూర్వవిద్యార్థులు పోలోజు రాజేంద్ర ప్రసాద్, పుల్లగొమ్మి జగన్మోహన రావు, తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులకు' ఉపన్యాస పోటీలు

జయశంకర్ భూపాలపల్లి సోషల్ ఫోరమ్

నవతెలంగాణ-గణపురం

జాతీయ ప్రకతి వైద్య దినోత్సవంను పురస్కరించుకొని అన్ని రకాల ప్రభుత్వ పాఠశాలలోని గురుకుల పాఠశాలలతో 8, 9వ తరగతి విద్యార్థులకు 'మానవ జీవన విధానంలో ప్రకతి పాత్ర' అనే అంశంపై తెలుగు భాషలో ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి సోషల్ ఫోరమ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోతర్ల సతీష్, గుగులోత్ రాంధన్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోవారు మాట్లాడారు. ప్రకతిని పరిరక్షించు కోవాలనే స్పహ బాల్యంలోనే పిల్లలకు గ్రహణపరచడానికి, ప్రకతి విధ్వంసం వలన ప్రాణులకు తీవ్ర నష్టం కలుగుతుందనే పరిస్థితిని అర్థం చేయించడానికి ఈ ఉపన్యాస పోటీలు దోహద పడతాయని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాఠశాల స్థాయిలో ఉపన్యాస పోటీలు నిర్వహించి ప్రథమ విజేతను మండల స్థాయి పోటీలకు పంపాలన్నారు. 15న ప్రతి మండలంలో మండల నిర్వాహకుల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తామన్నారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం వచ్చిన విద్యార్థిని జిల్లాస్థాయి పోటీలకు పంపాలన్నారు. 16న జిల్లా స్థాయి పోటీలను జడ్.పి.హెచ్.ఎస్ భూపాలపల్లిలో నిర్వహిస్తామని అన్నారు. విజేతలను 18న జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఏవైనా సందేహాలుంటే సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల వేదిక,జయశంకర్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పోతర్ల సతీష్ (9550627233), గుగులోత్ రాంధన్(8074260412)ను సంప్రదించవచ్చని తెలిపారు.

ఘనంగా సహకారవారోత్సవాలు

నవతెలంగాణ- కాటారం



కాటారం మండల కేంద్రంలోనీ సహకార సంఘం ఆవరణలో మంగళ వారం సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కాటారం సీఈవో ఎడ్ల సతీష్ సహకార జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వం సొసైటీల ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. సభ్యులు, స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సిబ్బంది గోపాల్, రాజబాపు, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం :



మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారోత్సవాల సందర్భంగా సీఈఓ మార్క శ్రీధర్ చేతుల మీదుగా సహకార జెండా ఆవిష్కరణ మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను బొంద పెట్టాలి : కాంగ్రెస్

నవతెలంగాణ - ములుగు




పదేళ్ల బీఆర్ఎస్ అధికార అహంకారాన్ని బొంద పెట్టాలని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధికార ప్రతినిధి కత్తెర పల్లి భాస్కర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ సీతక్కను ఓడించడమే ధ్యేయంగా వందల కోట్లతో కెసిఆర్ బినామీలు ములుగు నియోజకవర్గంలో అడుగుపెట్టి ములుగు ప్రజలను డబ్బులతో కొనాలని ప్రయత్నిస్తున్న బిఆర్ఎస్ టూరిస్టు నాయకులను తరిమి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కరోనా కష్టకాలంలో కానీ ములుగు జిల్లాలో వరదల సమయంలో గానీ ఏ గడపకి కష్టమొచ్చిన నేనున్నానంటూ ప్రజలతో రాజకీయాలకి అతీతంగా బంధాన్ని ఏర్పాటు చేసుకున్న ములుగు ప్రజల ఆత్మ బంధువు సీతక్క మంత్రి అవ్వాలనుకోవడం తప్పా అని అన్నారు. ప్రశ్నించే గొంతుక, పేద ప్రజల ఆశాజ్యోతి, జాతీయస్థాయిలో మరో మదర్ తెరిసా లా పేరు తెచ్చుకున్న సీతక్కని ఓడించాలని ప్రయత్నిస్తున్న బీఆర్ఎస్ నాయకులకు భంగపాటు తప్పదని తేల్చి చెప్పారు. ఒక ఆదివాసి మహిళపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని కానీ ములుగు ప్రజలే సీతక్కకు బలం అని ఆ ప్రేమను డబ్బుతో కొనలేరని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో గండ్రత్ జయాకర్, అనిల్, మహేందర్, సంపత్ ఇంద్రసేన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లోకి పలువురు బీఆర్ఎస్ నాయకుల చేరిక

నవతెలంగాణ- ములుగు

మండలంలోని నారాయణగిరిపల్లి గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ అధ్యక్షున మంగళవారం బీఅర్ఎస్ నుండి పలువురు కార్యకర్తలు, నాయకులైన ఆషాడపు మొగిలి, నేరేళ్ల సుధాకర్ రెడ్డి, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ములుగు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోకి పలు పార్టీల కార్యకర్తలు,నాయకులు, అందరూ ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. మాయమాటలు చెప్పి ఓట్లు దండుకోవాలని చూస్తున్నా బీఆర్ఎస్ నాయకులను మరోసారి నమ్మి మోసపోవద్దని అన్నారు. గడిచిన 10 ఏళ్లలో ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఒరుగ బెట్టింది ఏమీ లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రాగానే ఇచ్చిన 6 గ్యారెంటీ హామీలు అమలు చేస్తుందన్నారు. మీ ఇంటి ఆడబిడ అయిన సీతక్కను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీతక్క అన్నారు.



జిల్లా ఎన్నికల అబ్జర్వర్ పూజలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని మంగళవారం ములుగు జిల్లా ఎలక్షన్ అబ్జర్వర్ సవిన్ బన్సాల్ దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం అర్చక స్వాములు స్వామివారి శేష వస్త్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పుట్ట మధుకు మద్దతుగా వినూత్న ప్రచారం

నవతెలంగాణ-మహదేవపూర్

బీఆర్ఎస్ మహాదేవపూర్ మండల అధ్యక్షురాలు ఒడెటి స్వప్న ఆధ్వర్యంలో మంగళవారం మహాదేవ పూర్ మండలం బ్రాహ్మణపల్లీ ఎస్‌సి కాలనీలో వినూత్న రీతిలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. బొట్టు పెట్టి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మహిళ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రేమికుల ఆత్మహత్యాయత్నం

నవ తెలంగాణ, మంగపేట

పురుగుల మందు తాగి ప్రేమికులు ఆత్మహత్య యత్నం చేసిన సంఘటన మంగళవారం మండలంలోని మల్లూరు హేమాచలంపై జరిగింది. మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన శిరీష (20), ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన బెజ్జంకి రాజేష్ (23) లు గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. వీరి ప్రేమ వివాహానికి పెద్దలు నిరాకరించడంతో మనస్తాపం చెంది మండలంలోని మల్లూరు చేరుకుని పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నారు. గమనించిన స్థానికులు వెంటనే 108 కి సమాచారం అందించగా చికిత్స నిమిత్తం ఏటూరునాగారం తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్సానిమిత్తం ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు.



తెల్లం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ...

నవాతెలంగాణ-వెంకటాపురం

మండల కేంద్రంలో భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో మంగళవారం బైక్ ర్యాలీనిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎమ్మెల్సీ, భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ తాతా మధుసూదనరావు పాల్గొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ని గెలిపించాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాజేడు వెంకటాపురం సంయుక్త కా ఆర్డినేటర్ గొడవర్తి నరసింహమూర్తి, ఎంపీపీ సతీష్ కుమార్, పార్టీ అధ్యక్షుడు అధ్యక్షుడు గంప రాంబాబు , సీనియర్ నాయకుడు గుడపాటి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోదే బోయిన బుచ్చయ్య, ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్ ,సర్పంచులు పునేమ్ శ్రీదేవి పూజారి ఆదిలక్ష్మి సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మీ నారాయణ జగరా శివాజీ యాదవ్ శాంతమూర్తి యాదవ్ ,దర్రా దామోదర్ పిల్లరిశెట్టి మురళి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌ను గెలిపించుకుందాం

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడిఏ

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించుకోవాలని మండల అధ్యక్షుడు సునీల్ కుమార్, జడ్పీ కో ఆప్షన్ సభ్యురాలు వలియాబి, మాజీ ఎంపీపీ తూరం పద్మ సప్పిడి రామ్ నరసయ్య కార్యకర్తలతో కలిసి జోరుగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మీనరసింహారావు ఆదేశాల మేరకు నాయకులు మండల కేంద్రంలోని 12వ వార్డులో మంగళవారం ప్రచారం చేపట్టారు. 10 సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ అనేక రకాలుగా అన్ని వర్గాలకు సరిపడా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందరిని ఆదుకున్న ప్రభుత్వం బీఆర్ఎస్ అని తెలిపారు. ఆ పార్టీని గెలిపిస్తే పేద ప్రజలందరికీ కూడా సమన్యాయం కలుగుతుందని, మరో మారు కారు గుర్తుకు ఓటు వేసి ఆ పార్టీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఈసం స్వరూప రామకష్ణ బండి లక్ష్మి జాగటి లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడిఏ

కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలంటూ కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలో మంగళవారం గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క ఆదేశాల మేరకు నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మంచి సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం కలుగుతుందని కార్యకర్తలు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఖలీల్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్ మండల అధ్యక్షుడు చిటమట రఘు మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న ఎల్లయ్య ఆధ్వర్యంలో సుమారు 50 మంది కార్యకర్తలు బయలుదేరి ఆయా వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ సీతక్క చేసిన సేవలను వివరించారు. కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కట్కూరి రాధిక, మండల అధికార ప్రతినిధి అక్బర్, టౌన్ ప్రెసిడెంట్ సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.



బీఎస్పీని గెలిపించండి : భూక్య జంపయ్య

నవతెలంగాణ-గోవిందరావుపేట

బహుజనులకు సమన్యాయం కొరకై బీఎస్పిని గెలిపించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జంపయ్య ఓట్లను అభ్యర్థించారు. మంగళవారం మండలంలోని దుంపెల్లి గూడెం, ఎల్బీనగర్ రాంనగర్ గ్రామాల్లో బి.ఎస్.పి కార్యకర్తలు విస్తతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జంపయ్య దుంపలగూడెం గ్రామానికి చెందిన పోరిక శివరాం నాయక్ కుమార్తె సారబ్బ కుమారుడు కావడం ఎస్టి బంజారాలో ఉన్న వాళ్లలో సగానికి పైగా బంధువులే ఉండడం జంపయ్యకు కలిసి వచ్చే అంశంగా మారింది. ఈ సందర్భంగా జంపయ్య మాట్లాడుతూ తను చిన్నతనం నుంచి ఈ ఏరియాలో తిరిగానని సమస్యలు తనకు తెలుసని సమస్యల పరిష్కారానికి అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు.యువకుడిగా విద్యావంతునిగా అందరికీ సుపరిచితుడుగా ఉన్న తనను ఆదరించి ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు.

ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని బుర్రకాయల గూడెం, గాంధీనగర్ గ్రామాలలో మంగళవారం ధర్మ సమాజ్ పార్టీ ధర్మ యుద్ధంభూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తూరి రవీందర్ ఆధ్వర్యంలో గడపగడపకి ప్రచారం చేశారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ లకి రాజకీయంగా,సామాజికంగా జరుగుతున్న అన్యాయాలను వివరించారు. 93 శాతం ఉన్న బీసీ ,ఎస్సీ ,ఎస్టీ ల బ్రతుకులు మారడం లేదని తెలిపారు. ఏడు శాతం ఉన్న అగ్రకుల పార్టీల పాదాల కింద నలిగిపోతున్న సమాజానికి రాజ్యాధికారం అందించడానికి ధర్మ సమాజ్ పార్టీకి ఓటు వేయాలన్నారు. మండల, గ్రామ నాయకులు, కండె రవి, కోగిల జితేందర్, కుర్రి స్వామి, పొనగంటి రత్నాకర్, ఇంజపెల్లి విక్రమ్, బొజ్జపల్లి మహర్షి ,గొట్టే సుభాష్ పాల్గొన్నారు.

జోరుగా బీఎస్పీ ప్రచారం

నవతెలంగాణ మల్హర్ రావు

మంథని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా నారాయణరెడ్డి గెలుపే లక్ష్యంగా మండల బీఎస్పీ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం మండల బీఎస్పీ అధ్యక్షుడు రాజుకుమార్ ఆధ్వర్యంలో మండలంలోని చిన్న తూండ్ల, పెద్దతూండ్ల,రుద్రారం గ్రామాల్లో ఇంటింటా విస్తతంగా ప్రచారం నిర్వహించారు. బీఎస్పీ అధికారంలోకి వస్తేనే బహుజన, అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. మంథనిలో చల్లా నారాయణ రెడ్డి గెలుపే దిశగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి మంచి ఆదరణ వస్తుందన్నారు. బీఎస్పీ పార్టీ అధికారంలోకి వచ్చిన వెనువెంటనే అభివద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన బహుజన రాజ్యాధికారాన్ని సాధించుకుందామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు బొంతల రాజు యాదవ్,రాగం ఐలయ్య యాదవ్, రాజయ్య పాల్గొన్నారు.

చల్లా నారాయణ రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలంలో పలు గ్రామాలలో, పంట చేనుల కూలీల వద్దకు వెళ్లి బీఎస్పీ పార్టీ అభ్యర్థి చల్లా నారాయణ రెడ్డి ని గెలిపించాలి అంటూ బీఎస్పీ నాయకులు ప్రచారం చేశారు. మంగళవారం ఎత్నరాం, సింగంపల్లి, కనుకునూరు పలు గ్రామాలలో సందర్శించి, బీఎస్పీ పార్టీ మేనిఫెస్టో గురుంచి చెపుతూ, మంథని నియోజకవర్గంలో బహుజన జెండా ఎగరేయాలని గ్రామాలలో తిరిగి ప్రచారం చేసిన బీఎస్పీ నాయకులు.

కాంగ్రెస్‌లోకి టీడీపీ నాయకులు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోనిఅంబటి పెళ్లి గ్రామానికి చెందినమండల టీడీపీ సీనియర్ నాయకులుబండం తిరుపతి రెడ్డి, డాక్టర్ బంధం లచ్చిరెడ్డి మంగళవారం ఎమ్మెల్యే శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2006లో సర్పంచ్ గాతెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసిస్వల్ప ఓట్లతో ఓడిపోయిన తిరుపతి రెడ్డి మండలంలో బలమైన టిడిపి నాయకుడు. ముఖ్యంగా అంబటి పెళ్లి గ్రామంలో బలమైన టిడిపి నాయకునిగా కొనసాగతున్నారు. కాగా కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కొంతవరకు కాంగ్రెస్ పార్టీలో బలంచేరింది. అతని అన్న డాక్టర్ లచ్చిరెడ్డి పార్టీలో చేరడం విశేషం.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోమంగళవారం సర్పంచ్ శ్రీపతిబాపు సమక్షంలో భరాస పార్టీలోకి చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారిలో మెరుగు రమేశ్,మరియు చేనపూరి మహేష్,మెరుగు రవీందర్, రాఘవేంద్ర ఉన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-రేగొండ

ఇటీవల అనారోగ్యంతో మతి చెందిన కుటుంబాలకు మంగళవారం బిఆర్ఎస్ నాయకులు ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని బాగిర్తి పేట గ్రామానికి చెందిన పెండెల సమ్మయ్య, దాసరి రాజయ్య లు ఇటీవల అనారోగ్యంతో మతి చెందారు. వారి కుటుంబాలను వైస్ ఎంపిపి కుందూరు ఉమా రాణి విద్యాసాగర్ రెడ్డి లు పరామర్శించారు. సమ్మయ్య కుటుంబానికి 2 వేలు, రాజయ్య కుటుంబానికి 3 వెల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. వైస్ ఎపిపి కుందూరు ఉమా రాణి విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ.. మతుల కుటుంబాలను అని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. వారి వెంట స్థానిక సర్పంచ్ బొక్క భాస్కర్, జడ్పీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రహీం, ఉప సర్పంచ్ ఎండి యాకూబ్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీపతి నాగరాజు, వార్డు సభ్యులు పెండేల శంకర్, పెండెల సాంబయ్య, పసుల స్వామి ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ -మహాముత్తారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం ములుగుపల్లి గ్రామం లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన అల్లి సారక్క కుటుంబ సభ్యులకు మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు తెలంగాణ వెంకటేశ్వరరావు ఆర్థిక సహాయం చేశారు.

కడియం గెలుపుకై విస్తృత ప్రచారం

నవతెలంగాణ-జఫర్ గఢ్



నియోజక వర్గ శాసనసభ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపు కొరకు కడియం ఫౌండేషన్ వ్యవస్థాపకులు కడియం కావ్య, కడియం దివ్య మంగళవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి కడియం శ్రీహరి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ సుదర్శన్, జెడ్పిటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, మండల పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ కనకయ్య, బానోత్ రాజేష్ నాయక్, మాజీ ఎంపీపీ అయోధ్య , సర్పంచ్ గాదేపాక అనిత సుధాకర్ బాబు , గ్రామ శాఖ అధ్యక్షులు కుల్ల రాజు, సింగారం శ్రీధర్, సర్పంచ్ సంపత్ రెడ్డి, ఎంపిటిసి దేవేందర్, మార్కెట్ డైరెక్టర్ వరుణ్ , వార్డు మెంబర్ కుక్కల సారంగం, యాకుబ్ భాషా, మైనార్టీ నాయకులు ముజీఫద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
10
జనగామ
బుధవారం | నవంబర్ 15, 2023 | www.navatelangana.com

నేటి పిల్లలే భావితరానికి గొప్ప మేధావులు: సివిల్ జడ్జీ విక్రమ్

నవతెలంగాణ-జనగామ



నేటి పిల్లలే భావి తరానికి గొప్ప మేధావులని జనగామ జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్ అన్నారు. 2023 న బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారంస్థానిక సెంట్ మేరీస్ హై స్కూల్ లో బాలల దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేటి పిల్లలే భావితరానికి గొప్ప మేధావులు అన్నారు. బాలబాలికలను ఉద్దేశిస్తూ చదువుల్లో, ఆటలలో ముందంజలో ఉండాలన్నారు. అదేవిధంగా పిల్లలకు ఉన్న చట్టాలు ,హక్కులు- బాధ్యతల గురించి వివరించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు చాలా వివరంగా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెంట్ మేరీస్ హై స్కూల్ ప్రిన్సిపాల్ బి. శ్రీధర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. రవీందర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జ్యోత్స్న, అసిస్టెంట్ లీగల్ ఎ యిడ్ కౌన్సిల్ ఆర్. శ్రీహరి, ప్యానల్ అడ్వకేట్ కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పీవీఆర్ పాఠశాలలో.. ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని వనపర్తి పివిఆర్ పాఠశాలలో మంగళవారం జాతీయ బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల చైర్పర్సన్ శ్రీలత రెడ్డి , కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి హాజరయ్యారు. నెహ్రు చిత్రపటానికి నెహ్రూ సేవలను కొనియాడుతూ విద్యార్థులపై వారికున్న ప్రేమానురాగాలను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, చిన్నారులను అని రంగాలలో తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. మన పాఠశాలలో జరిగే ప్రతి కార్యక్రమం విద్యార్థులలో ప్రతిభ, నైపుణ్యాలను గుర్తించి వారి విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా విద్యాబోధన ఉంటుందని తెలిపారు .పండిట్ జవహర్లాల్ నెహ్రూ విద్యార్థుల పట్ల చూపించే ప్రేమను తెలుపుటకు ఈ బాలల దినోత్సవం ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బందం నాటికలతో , మరియు విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నేటి బాలలే భవిష్యత్తు సమాజ రక్షకులు

నవతెలంగాణ-బచ్చన్నపేట



పాఠశాల స్థాయి నుండి క్రమశిక్షణతో కూడిన విద్యతో ఉత్తమ పౌరులుగా మారి భవిష్యత్తు సమాజ రక్షణకు దోహద పడతారని వాణి స్కూల్ ప్రిన్సిపల్ భాస్కరుని సుమలత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వాణి హైస్కూల్లో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వివిధ దేశ నాయకుల వేషధారణలో అలరించారు.ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపల్ బహుమతులను అందించారు. వేషధారణలలో ఎన్ సాయి తేజ ప్రథమ బహుమతి, ఎం శ్రీజ ద్వితీయ బహుమతి ఎం చార్విక్ చారి తతీయ బహుమతులను అందుకున్నారు. వీరితోపాటు ఏం సాత్విక్ కన్సోలేషన్ బహుమతి పొందాలని ప్రిన్సిపల్ తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విజయభేరి సభకు తరలిన నెల్లుట్ల కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-లింగాలఘనపురం

స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న విజయభేరి సభకు రేవంత్ రెడ్డి విజయభేరి సభకు మంగళవారం నెల్లుట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. నెల్లుట్ల గ్రామ కాంగ్రెస్ శ్రేణులు వీరిలో ముఖ్య నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్సింగ రమేష్ , సీనియర్ నాయకులు కోయ్యడ రామలింగం, యువ నాయకుడు భాస్కర్, వార్డు సభ్యులు దీకొండ రాజు , గడ్డం యాదగిరి , కడకంచి గట్టయ్య , తుపాకుల వెంకటేశం , నాయకులు ఉప్పల హరిబాబు , కొండ్ర యోనా , యువజన నాయకులు శ్రీకాంత్, ఎర్ర శ్రీను , నవీన్ , శ్రీకాంత్ , ప్రవీణ్ తదితరులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు . మండల కేంద్రం తోపాటు అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

ఘన్‌పూర్ గడ్డపై గులాబీజెండా ఎగరడం ఖాయం: బీఆర్ఎస్ అభ్యర్థి కడియం



20న కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

స్టేషన్ ఘనపూర్ గడ్డపై గులాబీజెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి ధీమా వ్యక్తం చేశారు. మంగళ వారం నియోజక వర్గ కేంద్రంలో చిల్పూర్ మండల ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో అమలు చేసిన, చేయబోతున్న పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని, ఏ కార్యకర్త.. ఏమాత్రం అశ్రద్ధ చేయకుండా గులాబీ జెండా గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ప్రతీ బీఆర్ఎస్ కార్యకర్త తానే అభ్యర్థి అనే రీతిలో కష్టపడి గులాబీ జెండాను ఎగురవేసే విధంగా శ్రద్ధ వహించి, గెలిపించాలని కోరారు. ఈనెల 20వ కేసీఆర్ ప్రచార బహిరంగ సభకు నియోజకవర్గంనుండి ప్రతీ బూతులో 250 మంది, మొత్తంగా లక్షమంది తరలించాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కష్ణారెడ్డి, చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఎంపీపీ సరిత బాలరాజు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, రాజ్ కుమార్, లోడెం రజిత, రవీందర్, మాదాసు వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు రమేష్ నాయక్, క్లస్టర్ ఇంచార్జిలు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో రాజకీయ ఆట మొదలైంది..ప్రజాక్షేత్రంలో తీర్పు ఎవరికో..?

పాలకుర్తి వైపే రాష్ట్రం చూపు

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణలో సాధారణ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం అక్టోబర్ 9న షెడ్యూల్ ప్రకటించడంతో పాలకుర్తి రాజకీయాల్లో ఆట మొదలైంది. బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల షెడ్యూల్ కు నెలరోజుల ముందే అభ్యర్థులను ఖరారు చేసి పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ప్రకటించిన విషయం తెలిసిందే. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అభ్యర్థిత్వం ఖరారు చేసేందుకు కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేసింది. సెప్టెంబర్17 న ఖమ్మం లో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభలో ఝాన్సీ రెడ్డి హస్తం గూటికి చేరడంతో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు నియోజక వర్గంలో రాజకీయాలకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఝాన్సీరెడ్డికి పౌరసత్వం లభించక



పోవడంతో అనూహ్యంగా ఝాన్సీ రెడ్డి కోడలు మామిడాల యశస్విని రెడ్డిని కాంగ్రెస్ పార్టీ తెరపైకి తీసుకువచ్చింది. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రెండవ జాబితాలో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా యశస్విని రెడ్డి పేరును ఖరారు చేస్తూ కాంగ్రెస్ అధిష్టానం యశస్విని రెడ్డికి బీఫామ్ అందజేసింది. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పూర్తి కావడంతో పాలకుర్తి నియోజకవర్గం లో రాజకీయ చదరంగానికి ఆజ్యం పోసింది. రాజకీయ పార్టీల ప్రచారంతో నియోజకవర్గంలోని గ్రామాలన్నీ హోరెత్తుతున్నాయి. పాలకుర్తి రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొన్నది. యశస్విని రెడ్డి అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ పార్టీ ఖరారు చేయడంతో కొంతమంది న్యాయవాదులు, సామాజికవేత్తలు యశస్విని రెడ్డి అభ్యర్థిత్వం చెల్లనేరదని కోర్టును ఆశ్రయించారు. సంబంధిత శాఖల అధికారులకు నోటీసులు జారీ చేశారు. కోర్టు ఈనెల 15కు విచారణను వాయిదా వేసింది. పాలకుర్తి నియోజకవర్గం లో రాజకీయ చదరంగం మొదలైంది. పాలకుర్తి రాజకీయ చదరంగంలో పాలకుర్తి వైపే రాష్ట్రం చూపు ఉన్నట్లు తెలుస్తుంది. సాధారణ ఎన్నికలకు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో ప్రజలు తండోప తండలుగా చేరడంతో ఆయా పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు ఎవరి అంచనాలు వారే వేసుకుంటున్నారని సమాచారం. నవంబర్ 30న జరిగే సాధారణ ఎన్నికల ప్రక్షేత్రంలో పాలకుర్తి నియోజకవర్గం లోని ప్రజలు ఎవరికి తీర్పునిస్తారో వేచి చూడాలి.

బాలయేసు పాఠశాలలో.. ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-దేవరుప్పుల

నేటి బాలలే రేపటి పౌరులని, చిన్న నాటి నుంచే అన్ని రంగాల్లో బాలలను తీర్చిదిద్దాలని ఫాదర్ దిలీప్‌కుమార్ అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు ఆధ్వర్యంలో మంగళవారం కేక్ కట్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలలకు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖాజా, మదన్‌మోహన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు .

ఇంజమూరి కుటుంబం చేయూత

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలంలోని కామారెడ్డి గూడెం పాఠశాల ప్రిన్సిపాల్ ఇంజమూరి శ్రీలత పాఠశాలలో విద్యార్థులకు వివిధ రూపాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, విద్యార్థులకు ప్రోత్సాహకాలు, నోట్ బుక్స్, బ్యాగ్ లను అందజేసిన విషయం తెలిసిందే. మంగళవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత తమ్ముడు ఇంజమూరి సుధాకర్, విజయలక్ష్మీల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవసరమైన మెటీరియల్, వస్తువులను అందజేసి విద్యార్థులకు ఉపాధ్యాయులకు రుచికరమైన భోజనంను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రకళ, లక్ష్మణ్, నిహారిక, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీహరికి రజక సంఘం మద్దతు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని కళ్లెం గ్రామంలో రజక సంఘం గ్రామ కమిటీ బీ ఆర్ఎస్ పార్టీకి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని రజక సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపిటిసి కష్ణవేణి శ్రీనివాస్ రెడ్డి కురుమ సంఘం మండల అధ్యక్షుడు బండ చంద్రమౌళి ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీహరి ని మర్యాద పూర్వకంగా కలిసి ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ మద్దతు తెలుపడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాగేందర్, భాస్కర్ రెడ్డి, కష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి లో బీఆర్ఎస్ బైక్ ర్యాలీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని కొత్తపల్లి గ్రామంలో మంగళవారం గ్రామ క్లస్టర్ ఇంచార్జ్ మండల జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఆదేశాల మేరకు స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి లక్ష మెజారిటీతో గెలవాలని బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ బూత్ కమిటీ, యూత్ వింగ్ ఆధ్వర్యంలో గ్రామంలో 150 బైకులతో యూత్ , కార్యకర్తలతో భారీగా ర్యాలీని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా క్లస్టర్ ఇంచార్జ్ మండల జడ్పీటీసీ గుడి వంశీదర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యమంలో సర్పంచ్ లు గణపతి, ప్రవంతి నాగరాజు, నాగేందర్, మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు, విష్ణు, నర్సింహులు, స్వామి, మండల నాయకులు, గ్రామ ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు,గ్రామ యూత్, అన్ని విభాగాల అధ్యక్షులు సభ్యులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో. ఆటవస్తువుల ఏర్పాటు

నవతెలంగాణ-బచ్చన్నపేట



వాస్విక్ ఫౌండేషన్ నిరంతరం సేవలలో తేలియాడుతూ నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకొని మంగళవారం ఐదవ సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా బచ్చన్నపేట మండలంలో రామచంద్రపురం గ్రామములోని ప్రభు త్వ పాఠశాల పిల్లలు ఆడుకోవడానికి పార్కులో ఆట వస్తువులను ఏర్పాటు చేశారు. ప్రధానో పాధ్యాయులు శ్యామోహన రాజు అధ్యక్షతన జరిగిన ప్రారంభ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ మూర్తి, ఎస్ఎంసీ చైర్మన్ బొట్టు సుధాకర్, వాస్విక్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఐలయ్య విద్యార్థులు, తల్లిదండ్రులు , గొట్టెఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వసనీయత లేని పార్టీలను నమ్మొద్దు

నవతెలంగాణ-ఇనుగుర్తి



విశ్వసనీయత లేని పార్టీల మాటలను ప్రజలు నమ్మొద్దని, బీఆంఎస్ కే ఓటు వేయా లని బీఆర్ఎస్ పార్టీ ఇనుగుర్తి మండల టౌన్ అధ్యక్షుడు బేత మల్ల చంద్రయ్య అన్నారు. మండల కేంద్రంలోని బిఆర్ఎస్ గ్రామ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఒర్రె కుమారస్వామికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యం, వ్యవసాయం, వాణిజ్యం, విద్య పట్ల సమదష్టితో పరిపాలన చేస్తున్న కేసీఆర్ కు మూడోసారి అవకాశం కల్పించాలని కోరారు. మూడవసారి కూడా మహబూబాబాద్ సిట్టింగ్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని అభిప్రాయం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమం లో నవనందుల శ్రీనివాస్, వార్డు సభ్యులు గాడుదుల సరిత రాజన్న, బోళ్ళ కొమురయ్య రజిత, మల్లె పాక రమేష్, సీనియర్ నాయకుడు బూర రజనీకాంత్, కొమ్మన బోయిన మహేందర్ ,పప్పుల శ్రీశైలం, పచ్చిపాల ఉమేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజల అభివృద్ధే కేసీఆర్ లక్ష్యం: మంత్రి సత్యవతిరాథోడ్



నవతెలంగాణ-నెల్లికుదురు

పోరాడే సాధించుకున్న తెలంగాణ ప్రజలను అభివృద్ధి అన్ని రంగాలుగా అభివృద్ధి పరచడమే కెసిఆర్ లక్ష్యమని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం మండలంలోని మునిగిలవీడు, పార్వతమ్మ గూడెం బ్రాహ్మణ, కొత్తపల్లి, నెల్లికుదురు రామన్నగూడెం, గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ నాయక్ ను గెలిపించాలని కోరుతూ మంగళవారం జడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ బాలాజీ నాయక్ తో కలిసి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ గతంలో వెనుకబడి ఉందని తెలంగాణ ఏర్పడిన తర్వాత కెసిఆర్ ఎన్నో రకాలైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఇటీవల రేవంత్ రెడ్డి రైతులకు మూడు గంటలు చాలని మాట్లాడడం విచారకరమని అన్నారు నేడు రైతులు కేసీఆర్ ప్రభుత్వం పట్ల హర్ష వ్యక్తంచేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికి రెండుసార్లు మీరు గెలిపించారు నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఇంకా అనుకున్న దానికంటే రెట్టింపుగా అభివృద్ధి చేసుకోవాలంటే ఈసారి తప్పకుండా శంకర్ నాయక్ ను గెలిపించాలని మంత్రి ప్రజలలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు నవీన్ రావు యాదగిరిరెడ్డి యాకన్న రుక్మిణివెంకట్ రెడ్డి పద్మసాయిలు ఎంపీటీసీ వెన్నాకుల వాణి శ్రీనివాస్ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్ రెడ్డి నెల్లికుదురు పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి మండల అభివద్ధి కమిటీ చైర్మన్ బిక్కు నాయక్ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బత్తిని అనిల్ గౌడ్ నాయకులు చిర్రా యాకాంతం గౌడ్ బొళ్ళ మురళి ప్రశాంత్ ఆకుతోట సంతోష్ గొట్టిముక్కుల ప్రభాకర్ రెడ్డి పులి రామచంద్రు పాశం రమేష్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ- గూడూరు



బరాస అభ్యర్థి శంకర్ నాయక్ గెలుపు కోసం గూడూరు మండలంలో పలు గ్రామాలలో ప్రచారం ముమ్మరం చేశారు మంగళవారం రోజున లైన్ తండా, ఒంపు తండా, ఉట్ల గ్రామాలలో వేరువేరుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రచారం మండలం చేశారు బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వివరిస్తూ మరో అవకాశం కల్పించాలని ఓటర్లను కోరారు ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బిరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, మండల ప్రధాన కార్యదర్శి నుకల సురేందర్, గుండెంగా ఎంపీటీసీ బొడా కిషన్, ఎమ్మెల్యే తనయుడు సూర్య చంద్ర కార్యకర్తలు పాల్గొన్నారు

మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా చంటి స్వామి నియామకం

నవతెలంగాణ-గూడూరు

మండలానికి చెందిన యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చంటి స్వామిని. మహబూబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ నియామక పత్రాన్ని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంకర అయ్యప్ప రెడ్డి మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అందజేశారు , ఈ సందర్భంగా చంటి స్వామి మాట్లాడుతూ నాపై నమ్మకంతో మహబూబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గా నియమించిన మహబూబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంకర అయ్యప్ప రెడ్డి . మహబూబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళి నాయక్ .జిల్లా నాయకులు రమేష్ చందర్ రెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి . జిల్లా కార్యదర్శి కొమ్మాలు . గూడూరు వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి గార్లకు ప్రతి గూడూరు మండల కార్యకర్తలకు కతజ్ఞతలు తెలిపారు

యూత్ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షునిగా గుండే పాక ప్రశాంత్ నియామకం

నవతెలంగాణ-నెల్లికుదురు

వావిలాల యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడుగా గుండేపాక ప్రశాంత్ ను నియమించినట్లు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోగుల అశోక్ యాదవ్ తెలిపాడు మండల కేంద్రంలోని కార్యకర్తలతో కలిసి సమావేశాన్ని నిర్వహించి మంగళవారం వినతిపత్రం అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీల చురుకైన వ్యక్తిగా కొనసాగుతున్నందుకు ఇతనికి ఈ పదవిని అప్పచెబుతున్నామని అన్నారు నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి బాధ్యత తీసుకుంటానని అన్నారు సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల యూత్ ప్రధాన కార్యదర్శి గుండేపాక యాకన్న గారు మరియు మహేందర్, రవీందర్, మునిందర్ ,నరేష్, లక్ష్మినారాయణ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాలించకుంటే కఠిన చర్యలు

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగులు సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష హెచ్చరించారు. మంగళవారం ఆయన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రికార్డులు పరిశీలించారు. వైద్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విధి నిర్వహణలో అలసత్వం వహించరాదని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. విధుల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డా మురళీధర్ మరియు స్థానిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భాషా మార్చుకోవాలి..

నవతెలంగాణ-మరిపెడ

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జాటోతు రామచంద్రనాయక్ తన భాషను మార్చుకోవాలని దంటకుంట తండా గ్రామ సర్పంచ్ గుగులోత్ భరత్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భరత కుమార్ మాట్లాడుతూ సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా దంటకుంట తండా కు ప్రచారానికి వచ్చిన రామచంద్రనాయక్ ఓటర్లను మనుషుల.. పశువుల.. అని జంతువులతో పోల్చడం హేయమైన చర్య అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పైన తప్పుడు ప్రచారం చేస్తున్న ఆయనను ఓటర్లు నిలదీయగా నా కొడకల్లారా... తొక్కుతా.. మీ సంగతి చూస్తా అంటూ సైలెంట్ గా ఉండండి ఒక అభ్యర్థిగా ఓటర్లను బెదిరింపులకు గురి చేయడం ఎంత మేరకు సబబు అని ప్రశ్నించారు..? మీకు సరైన పద్ధతి కాదని భరత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పై తప్పుడు వాగ్దానాలు, ప్రచారం చేస్తే ఊరుకోబోమన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి తగినబుద్ధి చెప్తారని , అభివృద్ధి ప్రదాత డిఎస్ రెడ్యానాయక్ అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని పేర్కొన్నారు.

గులాబీ ' లో జోష్.. సీఎం సభ సక్సెస్ తో శ్రేణుల్లో ఉత్సాహం

నవతెలంగాణ-తొర్రూరు

సీఎం సభ సక్సెస్ అయింది. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో మంగళవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు ట్రాక్టర్లు, లారీలు, ఆటోలు, ట్రాలీలు డీసీఎంల ద్వారా తరలివచ్చారు. వాహనాలు నిలపడానికి ప్రత్యేక స్థలాలు కేటాయించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తొర్రూరు డిఎస్పి వెంకటేశ్వర బాబు, సిఐ సత్యనారాయణ, ఎస్సై జగదీష్, సిబ్బంది భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన సందర్భంగా తొర్రూరు గులాబీమయం అయింది. ఎటు చూసినా గులాబీ జెండాలు, భారీ కటౌట్లు కనిపిస్తున్నాయి.

ఆకట్టుకున్న ఆటపాటలు



వేదికపై కళాకారులు చేపట్టిన ఆటపాటలు ప్రజలను ఆకట్టుకున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు పై పాడిన అభివద్ధి పాటలు, సబికుల్లో ఉత్సాహం నింపింది.

సీఎం పర్యటన ప్రశాంతం

తొర్రూరులో ఏర్పాటుచేసిన ప్రజా ఆశీర్వాద సభకు వచ్చిన సీఎం కేసీఆర్ పర్యటన ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం ఒంటిగంట 50 నిమిషాలకు సీఎం పర్యటన ఉంటుందని షెడ్యూల్లో పేర్కొనగా నిమిషాలకు మహబూబాబాద్ లోని ఆర్యభట్ట పాఠశాల ప్రాంగణంలో సీఎం కేసీఆర్ హెలికాప్టర్ నుంచి దిగారు. అక్కడి నుంచి ప్రత్యేక బస్సు ద్వారా సభా వేదిక వద్దకు చేరుకొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి వేదిక ముందుకు చేరుకున్న జనం సమావేశం అయిపోయేంతవరకు వేచి ఉన్నారు.

సీఎంకు ఘన స్వాగతం

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, సిట్టింగ్ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు ఘన స్వాగతం పలికారు.

అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవంగర

గర్భిణులు, చిన్నారుల కోసం అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ ఏసీడీపీఓ ఇందిరా అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అవుతాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తుందని చెప్పారు. అనంతరం నెలవారీగా గర్భిణులు, చిన్నారులకు అందించే పౌష్టికాహారాన్ని పంపిణీ చేసి సిబ్బందిని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇంద్రసేనారెడ్డి, అంగన్వాడీ సూపర్వైజర్ కవిత రెడ్డి, ఉపాధ్యాయులు చిరంజీవి, గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, ప్రతిభ, రంజిత, అంగన్వాడీ టీచర్స్ మంజుల, సునిత తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం..

నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ స్థానిక శాసన సభ్యుల ఎన్నికల నిర్వహణకు గూడూరు మండలంలో సర్వం సిద్ధం చేసినట్లు గూడూరు తాసిల్దార్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎం అశోక్ కుమార్ తెలిపారు మంగళవారం నవ తెలంగాణతో మాట్లాడుతూ పలు వివరాలను వెల్లడించారు మండలంలో మొత్తం 51 బూతులను 39 లొకేషన్ లలో ఏర్పాటు చేసినట్లు అన్ని బూతులను క్షుణ్ణంగా పరిశీలించి కావలసిన ఏర్పాట్లు మౌలిక వసతులను కల్పించినట్లు పేర్కొన్నారు కావున ప్రతి ఒక్కరూ ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగుతున్నట్లు తెలిపారు.

ఘనంగా సహకార వారోత్సవాలు

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని స్థానిక సొసైటీ కార్యాలయంలో మంగళవారం సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘం జెండా ను సిఇవో సింగు వెంకటేశ్వర్లు ఆవిష్కరించి మాట్లాడారు.ప్రభుత్వం సొసైటీ ల ద్వారా రైతులకు అందిస్తున్న స్వల్ప కాలిక, దీర్ఘ కాలిక రుణాలను తీసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సహకార వారోత్సవాలు 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో సంఘం సిబ్బంది భీముడు,రాజేష్,రవి,చంద్రశేఖర్,భద్రమ్మ, రైతులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఉద్యోగులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష అన్నారు మంగళవారం మండల పరిధిలోని అరిపిరాల మరియు చర్లపాలెం హెల్త్ వెల్నెస్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు వ్యాధి ఆరోగ్య కార్యక్రమాలు వాటి లక్ష్యాలను మరియు కుష్టు క్షయ మలేరియా డెంగ్యూ ఇలాంటి వ్యాధుల నివారణ చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు గర్భిణీలు చిన్నపిల్లల టీకాలు తదితర అంశాలపై రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు రుకుముద్దీన్ స్థానిక ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థి మోకాళ్ళ కృష్ణను గెలిపించాలి

నవతెలంగాణ-గార్ల



నిరంతరం పోరాటాలు చేస్తూ ఆదివాసి గిరిజనులకు, పేద ప్రజలకు అండగా నిలుస్తున్న పార్టీ తరఫున ఇల్లందు నియోజకవర్గ న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మోకాళ్ళ కృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాధినేని వెంకటేశ్వర రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆవునూరు మధు లు అన్నారు. స్థానిక న్యూడెమోక్రసీ కార్యాలయంలో జడ సత్యనారాయణ, జి.సక్రు ల అధ్యక్షతన మంగళవారం జరిగిన సదస్సులో వారు మాట్లాడారు. నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో మూడోసారి అధికారంలోకి రావడం కోసం బిఆర్ఎస్,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అధికారం ఇవ్వండని,బిజెపి పార్టీ మాకు అధికారాన్ని ఇస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని కొత్త నినాదంతో ముందుకొస్తుందని అచరణ సాధ్యం కాని హామీలను ఇస్తూ ఎలాగైనా అధికారంలోకి రావాలని చూస్తున్నాయని ప్రజలు పాలక పార్టీల ఎత్తుగడలు గమనించాలని కోరారు. ఈ సదస్సులో జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, నియోజకవర్గ ఎన్నికల కో- కన్వీనర్ సీతారామయ్య, జిల్లా నాయకులు నందగిరివెంకటేశ్వర్లు, మద్దివంచ సర్పంచ్ కుసిని బాబురావు, సిహెచ్ గణేష్, దేవేందర్, ఐలమ్మ వీరభద్రం,వెంకన్న, భద్రయ్య, మంగీలాల్, మానియా, మాధవరావు,ఎస్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వరంగల్
బుధవారం | నవంబర్ 15, 2023 | www.navatelangana.com

ఎస్‌బీసీని ప్రారంభించిన తహశీల్దార్ నాగరాజు



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చసుదర్శన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్కూల్ బ్యాంక్ ఆఫ్ చర్లపల్లిని నడి కూడ మండలం తహసిల్దార్ నాగరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటినుండే డబ్బులు పొదుపు చేయడం, బ్యాంకు సేవలు ఏ విధంగా ఉంటాయో తెలియజేయడం చాలా గర్వకారణమని మంచి కార్యక్రమాన్ని చేపట్టిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రమాదేవి, ఆర్ఐ హేమానాయక్, హెచ్ఎం అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, అంగన్వాడి సూపర్వైజర్ రోజా రాణి, కార్యకర్తలు భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్య, వీవీలు బాపూరావు, పరిషవేణి జ్యోతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనెల19న యువ ఓటర్లకు క్రికెట్ మ్యాచ్

- **స్వీప్ నోడల్ అధికారి పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మీ**

నవతెలంగాణ-వరంగల్

స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఉత్సాహవంతమైన యువ ఓటర్స్ కు ఈనెల 19 ఆదివారం క్రికెట్ మ్యాచ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్వీప్ నోడల్ అధికారి పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా ఈ నెల19 ఆదివారం ఉదయం 7 నుండి 11 గంటలు మధ్య జరుపబడుతుందని తెలిపారు. ఉత్సాహవంతులైన యువ ఓటర్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల ని అన్నారు ఔత్సాహికలుజిల్లా యువజన సంక్షేమ అధికారి వారిని సంప్రదించాలని చెప్పారు. స్వీప్‌లో భాగంగా, రాబోయే అసెంబ్లీ ఎన్నికల లో ఓటరు భాగస్వామ్యాన్ని పెంచేందుకు వరంగల్ లో కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.స్థానిక ప్రజలను భాగస్వాములను చేస్తూ ఓటు ప్రాధాన్యతను వివరించడం వరకు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు.ఇతర వివరాలు గురించి ఈ క్రింది నెంబర్లకు ఫోన్లో సంప్రదించగలరని 9347051066 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ఏనుమాముల మార్కెట్‌లో కొండ ప్రచారం



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో మంగళవారం వరంగల్ తూర్పు కాంగ్రెస్ అభ్యర్థి కొండ సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మంగళవారం ఉదయం మార్కెట్ కు చేరుకున్న కొండ సురేఖ మురళీధర్ రావు లు వ్యాపారస్తులను, హమాలి ఎడ్లబండ్ల కార్మికులను, ఎగుమతి దిగుమతి, దాడువాయిలను కలుసుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు కటకం పెంటయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగర్ల శ్రీనివాస్, పుప్పాల రాజేందర్ బైరబోయిన రవీందర్, ఎనగంటి నర్సింగంలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-సంగెం

మండలంలోని కాట్రపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి పరకాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మందాటి రాజేశ్వర్, వల్లెం కొమురారెడ్డి,దోపతి కొమురారెడ్డి, గట్టికొప్పుల ఎలయ్య, చింతిరెడ్డి వెంకట్ రెడ్డి, వరకాల సుధాకర్, మిక్యూరి సంపత్‌రెడ్డి, చోల్లేటి బుచ్చిరెడ్డి, దొపతి సాంబరెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తాడి కంటి వీరస్వామి, సుతారి ప్రసాద్, పొలాడి రమణారెడ్డి, చోల్లేటి రాజేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,కాంగ్రెస్ మండల కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని బూరుగుమల్ల గ్రామానికి చెందిన రాపాక వెంకన్న అనారోగ్యంతో మతి చెందగా వారి కుటుంబాన్ని ఏనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి మృతుని కుమారుడు అశోక్ కు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్, చిన్నపాక శ్రీనివాస్, బొబ్బాల జనార్ధన్ రెడ్డి, బొట్ల క్రిష్ణయ్య, బొబ్బాల వెంకట్‌రెడ్డి, బోట్ల భాస్కర్, కందికట్ల ప్రవీణ్ పాల్గొన్నారు.

దొరల పాలనకు చరమగీతం పాడాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట



దొరల పాలనకు చరమగీతంపాడితేనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుం దని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి గుండాల మదన్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని అమీనాబాద్, సూరిపల్లి, లింగగిరి, గొల్లభామ తండా, ఖాదర్‌పేట, రామన్నకుంట తండా గ్రామాల్లో ఏనుగు గుర్తుకు ఓటేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు పైగా బీఎస్పీ లో చేరగా వారికి కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కల్వకుంట్ల దొరల పాలనలో నర్సంపేట నియోజకవర్గం వెనుకబడిం దన్నారు. మొదటి ప్రాధాన్యత నిరుద్యోగులకు పది లక్షల ఉద్యోగులు కల్పిస్తుందని, ప్రతి మండలానికి ఒక్క ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మించి విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు.ఇప్పటికైనా నియోజకవర్గ ప్రజలు ఆలోచించి ఏనుగు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ మండల ఇన్చార్జ్ ఒంటరి రాములు, కూతురు ఝాన్సీ, ప్రసంగి, లక్క స్వామి, అశోక్, ప్రవీణ్, చందు, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రలోభాలకు గురై ఓటు అమ్ముకోవద్దు

నవతెలంగాణ-చెన్నారావుపేట

తల్లిదండ్రులను స్వేచ్ఛగా,న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకొనేలా విద్యార్థులు సమాజాన్ని జాగతం చేయాలని హెచ్ఎం జయ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ఓటు విలువైన ఆయుధంతో సమానమని, ప్రలోభాలకు గురై అమ్ముకోవద్దని ఈ దిశగా చర్చ జరిపి కుటుంబీకులు, గ్రామస్థుల్లో అవగాహన కల్పించి, చైతన్యం తెచ్చే బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశిధర్, సంతోష్ కుమార్, బాలాజీ రావు, వేముల మమత, సిహెచ్,మాధవి, కె.మాధవి, కె.మోహన్ రావు ,ఓ.కష్ణ క్రాఫ్ట్ టీచర్ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులంతా అరూరి వెంటే

నవతెలంగాణ-పర్వతగిరి



రాజకీయ జన్మనిచ్చి పదవులు ఇచ్చిన పార్టీని మోసం చేసి కాంగ్రెస్ లోకి వెళ్లిన జడ్పిటిసి సింగ్ లాల్‌తో మండలంలోని ఏ ఒక్క బంజారా నాయకుడు వెళ్ళడం లేదని సొంత సామాజిక వర్గంలోనే ఆదరణ లేదని మండల ఎస్టీ సెల్ నాయకులు అన్నారు. మండలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ని వదిలి కాంగ్రెస్‌లో చేరిన సింగ్‌లాల్ రాజకీయ జన్మనిచ్చిన బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసి స్వార్థం కోసం ఇతర పార్టీలో చేరారని విమర్శిస్తూ పార్టీ నుండి వెళ్లిపోయినందుకు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లునావత్ కమల, మాజీ జెడ్పీటీసీ లూనావత్ పంతులు నాయక్, సర్పంచ్‌ల ఫోరం మండల కార్యదర్శి బానోతు వెంకన్ననాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ రవి, మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రాములు, కల్లెడ పిఎసిఎస్ చైర్మన్ మనోజ్ కుమార్ గౌడ్, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ఏడు దొడ్ల జితేందర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్,ఎస్టీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపిటిసిలు, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్‌లు ప్రతీ ఇంటికి పంపిణీ చేసేలా పటిష్ఠ కార్యాచరణ



నవతెలంగాణ-వరంగల్

ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌లు ప్రతి ఇంటికి పంపిణి చేసేలా పటిష్ఠ కార్యాచరణ రూపొందించుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ ఆదేశించారు.

- **జాయింట్ చీఫ్ ఎలక్షన్ అధికారి సర్ఫరాజ్ అహ్మద్**

మంగళవారం ఆయన, రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి హైదరాబాద్ నుండి వెబ్ క్యాస్టింగ్ నిర్వహణ, ఓటరు స్లిప్పుల పంపిణీ తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణకు సంబంధించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించు కోవాలని, దీనికి అవసర మైన మేర యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని, స్థానికంగా అందుబాటులో ఉండే కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న యువతను వెబ్ క్యాస్టింగ్ కోసం వినియోగించు కోవాలన్నారు. ఓటర్లు ఓటరు జాబితాలో తమపేర్లను రీ-చెక్ చేసుకోవడానికి కరపత్రాల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్లు తమ పోలింగ్ కేంద్రానికి సులువుగా చేరే విధంగా రూట్ మ్యాప్‌ను రూపొందించాలని,ఎన్నికల నిర్వ హణ సందర్భంగా ఓటరు స్లిప్పులు అందలేదని గతంలో అనేక ఫిర్యాదులు వచ్చాయని, వీటి నివారణ కోసం ఎన్నికల కమిషన్ ముందస్తుగా ఓటరుస్లిప్పుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించిన మేరకు పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు స్లిప్పుల ముద్రణ చేసి వాటి పంపిణీ పకడ్బందిగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీ పర్యవేక్షణ కోసం నోడల్ అధికారిని నియమించాలని, ఓటరు స్లిప్పుల పంపిణీ అంశంలో ఫిర్యాదులు ఉంటే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఓట రు స్లిప్పుల పంపిణీ షెడ్యూల్‌ను రాజకీయపార్టీ లప్రతినిధులకు ముందస్తుగా తెలియజేయాలని, వివిధ రాజకీయ పార్టీల బీఎల్ఏలను సైతం ఓటరు స్లిప్పుల పంపిణీలో భాగస్వామ్యం చేయాలన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీపై ప్రతి రోజూ నివేదికలు సమర్పించాలని, ప్రతీ ఓటరుకు తప్పనిసరిగా ఓటరు స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థులకు, వారి అనుచ రులకు సి విజల్ యాప్ పై అవగాహన కల్పించాలని, సివిజల్ యాప్ ను విస్తతంగా వినియోగించడం వల్ల పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు, ఎన్నికల ప్రవర్తన నియామావళి ఉల్లంఘనలను అరికట్టేందుకు దోహద పడుతుందన్నారు. ఈ వీసీలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ నారాయణ, సదానందం, ఈడీ ఎం రాజకుమార్‌లు పాల్గొన్నారు.

ప్రతీ పేదింటికి 'సంక్షేమం' అందాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలి : రేవంత్‌రెడ్డి



- దోపిడి పాలకులను ఓడించాలి
- ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దోపిడి చేసింది కేసీఆర్ కాదా
- మార్పు కోరుకుంటున్న తెలంగాణ ప్రజలు
- కాంగ్రెస్ గెలిస్తే బీఆర్ఎస్ నాయకుల కరెంటు పీకేసుడే
- ఈ ఎన్నికలు దొంగకు పోలీసుకు జరుగుతున్న ఎన్నిక
- మీకు దొంగ కావాలా... పోలీసు కావాలా
- నియోజకవర్గాన్ని ఓ దొంగ పాలిస్తున్నాడు



నవతెలంగాణ-హసన్‌పర్తి / వర్ధన్నపేట

ఈ ఎన్నికలు దొంగకు పోలీసుకు జరుగుతున్న ఎన్నికలని మీకు దొంగ కావాలా..? పోలీసు కావాలా అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇనుముల రేవంత్‌రెడ్డి ప్రజలను ప్రశ్నించారు. గ్రేటర్ వరంగల్ మామునూరు లక్ష్మీపురంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణవరదరాజేశ్వర్‌రావు అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు ప్రజాఆశీర్వాద సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల దోపిడి చేసింది కేసీఆర్ కుటుంబం కాదా అని ప్రశ్నించారు. ఈ ఎన్నికలు ఆశామాషి ఎన్నికలు కావన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతో మంది పేదల బిడ్డలు బలిదానం చేసుకున్నారని, ఎందరో బిడ్డల త్యాగాలతో వచ్చిన తెలంగాణ ఎవడి పాలైందో. ఎవడు ఏలుతున్నడో.. ఎవడు దోచుకుంటున్నాడో ప్రజలందరికి తెలుసన్నారు. వర్ధన్నపేట, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాలో వేలాది ఎకరాల భూముల దోచుకొని ఈ రోజు వర్ధన్నపేట ఎమ్మెల్యేగా ఆరూరి రమేష్ ఏలుతున్నాడని విమర్శించారు. ల్యాండ్ పూలింగ్ భూముల పేరిట భూములను దోచుకొని ఈ రోజు పోలీసు బూట్లతో తన్నించునోడు మీకు ఎమ్మెల్యేగా ఉన్నడని అన్నారు.. రైతాంగం ల్యాండ్ పూలింగ్‌కు వ్యతిరేకంగా కొట్లాడుతుంటే ప్రభుత్వం అభివృద్ధి ముసుగులో రియల్ వ్యాపారం చేయాలన్న అక్కసుతో ఎమ్మెల్యే కలిసి ఉన్న అన్నదమ్ముల మధ్య తగాదాలు పెట్టించి అగ్గువసగ్గువ భూములు కొని ఎమ్మెల్యే రమేష్ మీ భూములను లాక్కోలేదా అని ప్రశ్నించారు. ల్యాండ్ పూలింగ్ జీవో ఇంకా రద్దు కాలేదన్నారు. ఈ సారి మళ్లీ ఎమ్మెల్యే రమేష్‌కు ఓటు వేస్తే అధికారంలోకి వచ్చిన వెంటనే మళ్లీ భూమలు లాక్కుంటారని అన్నారు. ఏత్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలని ఎందరో విద్యార్థులు ప్రాణత్యాగాలు చేసుకున్న విషయం తెలియదా అని ప్రశ్నించారు. తెలంగాణ రా ష్ట్రంలో దోపిడి పాలన సాగుతుందన్నారు. రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చి మళ్లీ ఎన్నికల్లో దోచుకునేందుకే మూడోసారి అవకాశం ఇవ్వమని బీఆర్ఎస్ అడుగుతున్నారని వారిని తిప్పికొట్టాలని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అని చెప్పి అధికారంలోకి వచ్చి ప్రాజెక్టుల పేరుతో దోపిడి చేశారని అన్నారు. అన్నారం, మేడిగడ్డ, సుందిల్ల ప్రాజెక్టుల పేరుతో లక్ష కోట్లు దిగమింగి పేక మేడలు కట్టి దోచుకోలేదా అని దుయ్యబట్టారు.

అధికార దాహంతో పేదలను, ఉద్యమకారులను పోలీసుల కాళ్ల కింద, దొరల చెప్పుకింద అణిచిపెట్టి తొక్కిపెట్టి మహిళలు, విద్యార్థులపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు.మనుమడు ఇంటికి పోతె ముడ్డిమీద తంతడని మనుమనికో మంత్రి పదవి కావాలని మనువన్ని మంత్రి చేయడానికి మూడోసారి అవకాశం ఇవ్వాలని కేసీఆర్ ఓట్లు అడుగుతున్నాడని మండిపడ్డారు.. కోడుకు, బిడ్డ, అల్లుడు, సడ్డకుని కొడుకులు పదవులు దక్కించుకొని ఇప్పుడు మనుమడి కోసం మూడో సారి ఎన్నికల్లో గెలిపించాలని ఆశపడుతున్నాడని విమర్శించారు. ప్రజలారా ఎవడినో మంత్రి చేయడానికి మన బిడ్డలు ప్రాణత్యాగాలు చేయలేదని ఎవడికో అధికారం కట్టబెట్టేందుకు త్యాగాల పునాధుల మీద తెలంగాణ తెచ్చుకోలేదని ప్రజలు ఇటువంటి వారికి ఓట్లు వేసి బానిసలుగా బతకవద్దని హితవుపలికారు. లక్షలాధి ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా భర్తీ చేయలేదని,. కాళేశ్వరం పూర్తి కాక ముందే మేడిగడ్డ కుంగిపోయింది. అన్నారం, సుందిల్ల దిక్కులేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. బుద్ధి ఉన్న గాడిదకొడుకు ఎవడన్న ఇసుకమీద బ్యారేజీలు కడతడా ? అని ప్రశ్నించారు. ఎనకట ఎవడో బుద్ధిమంతుడు పందిరివేస్తే కుక్కతోక తాకి కూలి పోయిందన్న చందంగా సీఎం కేసీఆర్ మాటతీరు ఉందన్నారు. డబ్బా ఇండ్లు వద్దు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ముద్దు అని కేసీఆర్ సన్నాసి అన్నాడని విమర్శించారు. ఇంటికో ఉద్యోగం ఇస్తాననిచెప్పిండు కానీ కేసీఆర్ ఇంట్లో వారికే పదవులు కట్టబెట్టారన్నారు. సారాల సోడ పోసిండని సడ్డకుని కొడుక్కి పదవి, సుట్టపోనికి పదవులు కట్టబెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం దోచుకుందన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు ఎక్కడ అమలుకాలేదని, ప్రతి నెల ప్రభుత్వ ఉద్యో గాలకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ప్రభుత్వానికి దాపురించిందన్నారు. కాంగ్రెస్ గెలొ స్తే కరెంటు ఉండదని అబద్దపు ప్రచారం కేసీఆర్ అబద్దపు ప్రచారం చేస్తున్నాడని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, కేటీరావు, హరీష్‌రావు, సంతోష్‌రావు, దయాకర్‌రావు, కవితారావు కరెంటు ఊడపికుతానని, మీకు ఫీజులే ఉండవని, మీ మోటార్లు కాలుతాయ్ అని, మీ ట్రాన్స్‌ఫర్మర్‌లు పేలుతాయని వర్ధన్నపేట గడ్డమీద నుంచి సవాల్ విసురుతున్నాని హెచ్చరించారు.ఏబీసీడీలు రాని దయాకర్‌రావుకు ఎవడన్న మంత్రి పదవి ఇస్తాడా అని ప్రశ్నించారు. నెత్తిమీద రూపాయిపెడతే పదిపైసలకు పనికిరాని అటువంటి వాడిని మంత్రిని చేసిండన్నారు. కేసీఆర్‌సుట్టపోనికి పదవి కట్టబెట్టిండని ఎద్దేవా చేశారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వరంగల్‌ను ఆక్రమించుకొని అడ్డంగా బిల్డింగులు కడితే వరదలు వచ్చి వరంగల్ మునిగిపోయిందన్నారు. ల్యాండ్ పూలింగ్‌ల పేదోడి భూములు గుంజుకోవాలని చూపసిండని అడ్డువచ్చిన వారిని పోలీసు బూటు కాళ్లతో తన్నించిండని గుర్తు చేశారు. ఈఎన్నికలు పోలీసు ఒక దొంగకు మధ్యన జరుగుతున్నాయని ప్రజలు దొంగల వైపు ఉంటారా, పోలీసు వైపు ఉంటారా అని ప్రశ్నించారు. ఇటువంటి వాళ్లను ప్రజలు ప్రజాప్రతినిధులు చేస్తే దోచుకోకపోతే ఏంజరుగుతుందో ప్రజలకు తెలియదా అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ సారథ్యంలో ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించుకోవాబలన్నారు. బానిస బ్రతుకులు పోవాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి ఇంటి గడప చేరాలన్నా కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఈ ఎన్నిల్లో పోటీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి కేఆర్.నాగరాజును, వరంగల్ పశ్చిమలో పోటీ చేస్తున్న నాయిని రాజేందర్‌రెడ్డిని, నర్సంపేటలో పోటీ చేస్తున్న దొంతి మాధవరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని ఓటర్లను అభ్యర్థించారు.

ఈ సందర్భంగా ఏఐసీసీ అబ్జర్వర్ సంజయ్ జాగిర్‌దార్ మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని ప్రతిపక్షాలు అబద్ధపు ప్రచారం చేస్తున్నాయన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న విషయాలను ప్రత్యక్షంగా చూడవచ్చని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ అబద్ధపు ప్రచారాలు నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి పేద ఇంటి గడపకు చేరుతాయని అన్నారు. సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ స్కీములతోనే పేదల సంక్షేమమన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ మాట్లాడుతూ తెలంగాణ యుద్ధంలో రేవంత్‌రెడ్డిది అర్జునుడి పాత్ర అని సంబోదించారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను గెలిపించేందుకే రెవంత్‌రెడ్డి యుద్ధం చేస్తున్నాడని అన్నారు. ఈ యుద్ధంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. కాంగ్రెస్‌ది త్యాగాల కుటుంబమని దేశం కోసం దేహాన్ని ముక్కలు చేసుకున్న ఇందిరాగాంధీ, రాహుల్‌గాంధీ చరిత్ర ప్రజలకు తెలియదా అన్నారు. రాష్ట్రంలో బిల్లా రంగాలు ఇద్దరు పాలిస్తున్నారని అక్కడ కేంద్రంలో మోడీ రాష్ట్రంలో కేడీ పాలన కొనసాగుతుందన్నారు. పెద్ద మోడీ, చినన కేడీ రాష్ట్రాని దోచుకుంటున్నారని మండిపడ్డారు. ప్రజలకు సేవకులుగా పనిచేసే పార్టీ ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. ఇక్కడ రాష్ట్రంలో అక్కడ ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోతుందని తెలిసి కూడా తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని సోనియాగాంధీకి బహుమతిగా ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ ధర్మసేన, ఎల్డీఎం కోఆర్డినేటర్ కుందూరి వెంకట్‌రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్‌రావు, టీపీసీసీ నాయకులు బంద్రు శోభారాణి, పీసీసీ ఫోక్ పర్సన్ బండి సుధాకర్, రాష్ట్ర నాయకులు దొమ్మటి సాంబయ్య, ఇనుగాల వెంకటరామిరెడ్డి, రాయపురం సాంబయ్య, నమిండ్ల శ్రీనివాస్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, నాయకులు డాక్టర్ పులి అనిల్‌కుమార్, డాక్టర్ పెరుమాండ్ల రామక్రిష్ణ, పింగిళి వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్లపల్లి తిరుపతి, పోరెడ్డి మహెందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆరూరిని లక్ష మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-పర్వతగిరి



త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో బాగంగా వర్ధన్నపేట నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్‌ను లక్ష ఓట్ల మెజార్టీ మెజారిటీతో గెలిపిం చాలని మంగళవారం మండలం లోని బూరుమల్ల గ్రామం లోని చింతకుంట తం డా, ముంజాలకుంట తండా లోని పంట పొలాల్లోకి వెళ్లి రైతులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూర్గుమల్ల సర్పంచ్ జితేందర్ రెడ్డి, గోరుగుట్ట తండా సర్పంచ్ బానోతు వెంకన్న, బానోతు రవి, తూర్పు తండా సర్పంచ్ బానోతు విజయ, మూడెత్తుల తండా సర్పంచ్ లక్‌పతి, గుగులోతు తండా సర్పంచ్ మోతి లాల్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం ...

ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వర్ధన్నపేట నియోజక వర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు కోసం మండలం లోని ఆయా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతోంది .మండలం లోని టి. సోమారం, ఇస్లావత్ తండా పరిధిలోని మూడు తండా,మంగలి బోడు తండాలో సర్పంచ్ రమేష్ ఆధ్వర్యంలో, దౌలత్‌నగర్‌లోని బాజీతండా, తీతమ్మతండా, అజ్మీ రా తండాల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రం లోని 262 బూత్ లో ఎంపిటిసి మాడుగుల రాజు, నీరటి బాబు ఆధ్వర్యం లో గడప గడపకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, సర్పంచ్ రాపాక రేణుక,సర్పంచ్ కొల్లూరి వేంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యాదవుల ఏకగ్రీవ తీర్మానం ..

మండలంలోని ఏనుగల్లులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ గెలుపుకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ యాదవులు మంగళవారం ఏకగ్రీవ తీర్మానం చేసుకున్నారు. ఈ కార్యక్రమం గాలి జంగల్, జంగిలి మల్లయ్య, ఎంపిటిసి కోలమల్లయ్య, ఉపసర్పంచ్ పెండ్లి రమేష్, వార్డు సభ్యులు లక్ష్మణ్ యాదవ్, నాగరాజు, వక్కల రాజు, పెదకాసు చంద్రమౌళి, చంద్రయ్య, శీలం మహేందర్, మంద కుమార్, మారబోయిన ఎల్లయ్య, జంగిలి రాములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి



నవతెలంగాణ-హనుమకొండ

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం లౌకికవాద పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తీవ్రంగా కృషి చేయాలని హనుమకొండ సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి కార్యకర్తలను కోరారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం ఊట్కూరి రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణ కోసం, లౌకిక వాదం పెంపొందించుటకై ఇండియా కూటమి కృషి చేస్తున్నదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలలో నిలబడిన లౌకికవాద పార్టీ అయిన కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, ఆదరి శ్రీనివాస్, కర్రె లక్ష్మణ్, నకీర్త ఓదెలు, మునగాల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

సహకార వారోత్సవాల్లో జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-నెక్కొండ

అఖిల భారత సహకార 70వ వారోత్సవాల సందర్భంగా నెక్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో సీఈవో మొడెం సురేష్ సహకార సంఘ జెండా ఆవిష్కరించారు. 70 ఏళ్లుగా సహకార సంఘం వివిధ అంశాలలో రైతులకు సేవలందిస్తున్నట్లు సీఈవో చెప్పారు. సహకార సంఘాల ద్వారా రైతులకు ఎరువులతో పాటు రుణాలను అందించి సహకారం అందిస్తున్నమ్మన్నారు. కార్యక్రమంలో సంఘ స్టాఫ్ అసిస్టెంట్ లు పొట్లపెల్లి సురేష్, మహమ్మద్ అజ్మత్, రైతులు దుగ్గి వెంకట్ రెడ్డి, పుట్టపాక యాదగిరి, పొదల సురేష్, రాపాక అనిల్, భద్ర, కుమార్, సంపత్, శ్రీను, అంతయ్య రాజు హరి, యాకయ్య పాల్గొన్నారు.

వీధి వ్యాపారులను కాపాడుకుంటా : నన్నపునేని



నవతెలంగాణ-మట్టెవాడ

నిరుపేదల నిర్మూలన కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానని తూర్పు ప్రజలే తనకు పెద్ద ఆస్తి అని బీఆర్ఎస్ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నలుపునేని నరేందర్ అన్నారు. వరంగల్ వీధి వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో రాజశ్రీ గార్డెన్స్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఈగ మల్లేశంతో కలిసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తాను పక్క లోకల్ అని అండర్ బ్రిడ్జి పక్కన ప్రజలకు అందుబాటులో ఉంటానని తాను సంపాదించిన ఆస్తి ఏదైనా ఉంది అంటే అది తూర్పు నియోజకవర్గ ప్రజలేనని అన్నారు. మేయర్‌గా, ఎమ్మెల్యేగా ఏ రోజు వీధి వ్యాపారులను ఇబ్బంది పెట్టలేదు వాళ్ళను బతుకులు నిలబెట్టానన్నారు. మీ వ్యాపార అడ్డా ఎక్కడ ఉంటే అక్కడే వ్యాపారం చేసుకునే విధంగా నేను చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, జెడ్ఆర్సిసి మెంబెర్ చింతాకుల సునీల్, వీధి వ్యాపారుల రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్, వీధి వ్యాపారుల వరంగల్ అధ్యక్షులు షేక్ ఫక్రుద్దీన్ స్వామి రఫీ, అబీబ్, పెద్ద యాకుబ్, నాయకులు, వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని లింగాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకులు నమిండ్ల నర్సయ్య (అగ్ని),మైదం నవీన్,మొహమ్మద్ హసేన్ లు బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి సర్పంచి తప్పెట రమేష్ ఆధ్వర్యంలో దొంతి రామిరెడ్డి సోదరుడు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

నవతెలంగాణ
హనుమకొండ
బుధవారం | నవంబర్ 15, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ పార్టీలో చేరిన పర్వతగిరి జెడ్పీటీసీ సింగులాల్

నవతెలంగాణ-హసన్‌పర్తి / పర్వతగిరి



పర్వతగిరి జెడ్పీటీసీ బానోతు సింగులాల్‌తో పాటు అతని భార్య మాజీ కార్పోరేటర్ బానోతు కల్పనాసింగులాల్ సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇనుముల రేవంత్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి స్వాగతించారు. దీంతో పర్వతగిరి మండలంలో బీఆర్ఎస్ పార్టీకి పెద్ద ఎదురు దెబ్బ అని పార్టీ నాయకులు గుసగుసలాడుకుంటున్నారు.

హార్వెస్టర్ ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-కమలాపూర్



బైక్ పై వస్తున్న వ్యక్తిని హార్వెస్టర్ ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కుమ్మరి రమాకాంత్ తన వ్యక్తిగత పనుల నిమిత్తం హనుమ కొండకు వెళ్లి తిరిగి తన స్వగ్రామం గూడూరుకు బయలుదేరి వస్తుండగా అంబాల గ్రామంలోని ఎస్సీ కాలనీ వద్ద హార్వెస్టర్ ఎదురుగా వచ్చి ఢీకొనడంతో తలకు తీవ్రమైన గాయాల య్యాయి. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకొని యువకుని అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం హనుమకొండకు తరలించారు.

విద్యార్థులు గొప్పగా రాణించినప్పుడే గురువులకు గుర్తింపు





నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యార్థులు ఇష్టంతో చదివి సమాజంలో గొప్పగా రాణించినప్పుడే చదువు నేర్పిన గురువులకు గుర్తింపు అని తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయం హసన్‌పర్తి హెచ్‌ఎం అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు హసన్‌పర్తి తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వయంపరిపాలనా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నిర్వహించి బాలల దినోత్సవంలో చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు నిర్వహించిన సీతాకోక చిలుకలు-ఎగిరే విద్యా కుసుమాలు అనే థీమ్ ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. విద్యార్థినీలు టీఆర్ఈఐ సొసైటీ సెక్రటరీ, డిప్యూటీ సెక్రటరి, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఒక్కరోజు పాఠశాల నిర్వహణ బాధ్యతలు చేపట్టి చక్కటి ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో హోష్‌ను నింపాయి. వివిద ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభకనబర్చిన బహుమతులు గెలుచుకున్న విద్యార్థినీలకు హెచ్‌ఎం అశోక్‌రెడ్డి చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ అరుణకుమారి, డిప్యూటీ వార్డెన్ స్వర్ణముఖి, ఉపాధ్యాయులు తులసి, వినయ్‌కుమార్, క్రిష్ణవేణి, రాజకుమారి, రమా,శోభ, స్వేత, విజయలక్ష్మీ, ఎలుకరాజు రేణుక, వ్యాయామ ఉపాధ్యాయురాలు కమలకుమారి తదితరులు పాల్గొన్నారు.

వేలేరు : మండల కేంద్రం వేలేరులోని జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలలతో పాటు మండలంలోని వివిధ పాఠశాలల్లో నవంబర్ 14 జవహర్లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం వేలేరులో జడ్పిహెచ్ఎస్ హెచ్‌ఎం జి.రాజన్న, ఎంపీపీఎస్ హెచ్ఎం.లీలాబాయి, జడ్పిహెచ్ఎస్ ఎర్రబెల్లి హెచ్ఎం ఎం.చంద్రమౌళి, ఎంపిపిఎస్ ఎర్రబెల్లి హెచ్ఎం గణపతినాయక్, శాలపల్లి హెచ్ ఎం యెర్ర తిరుపతి, చింతల తండా హెచ్ఎం మహేశ్వర్‌తోపాటు మండలంలోని వివిధ పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పోతుల ఉమాదేవీ, బొల్లం కుమార స్వామి, సీఆర్పీ మొగిలిచెర్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్లెడ ఆర్‌డిఎఫ్‌లో ....

పర్వతగిరి : మండలం లోని కల్లెడ ఆర్ డి ఎఫ్ పాఠశాలలో మంగళవారం ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ డి ఎఫ్ డైరెక్టర్ సవిత డాటే ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడారు.చిన్న పిల్లలు దేవుళ్ళ తో సమానం అని అన్నారు.అనంతరం పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలతో పలువురిని అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఎఫ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ విష్ణుమూర్తి, కరస్పాండెంట్ అశోక చారి, హెడ్మాస్టర్లు శ్రీనివాస్, రాములు, చేరాలు, కాలేజీ ప్రిన్సిపాల్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో, ప్రగతి సింగారంలోని సన్ రైస్ పాఠశాలలో మంగళవారం జాతీయ బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ మామిడి పథ్వి, సుభాషిని దేవి, పెంట తిరుపతి పండిట్ జవలాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మామిడి అనురాధ, ఉపాధ్యాయులు స్వాతి, ప్రసన్న, జయ, మాధవి, సౌమ్య, మౌనిక, ఐశ్వర్య, సుమలత, సంధ్యారాణి, శ్రీధర్, కిరణ్, సాయిరెడ్డి, జ్యోతి, గీత, అనుష, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐనవోలు : ఉడుతగూడెం పాఠశాలలో మంగళవారం ప్రైమరీ స్కూలు ఉడుత గూడెం నందు జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజును పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. హెచ్‌ఎం చుంచుకాల లింగారావు నెహ్రూ చిత్రపటానికి పూల మాలవేసి జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయురాలు ప్రతి కంఠం ఉమాదేవి, కొండేటి ప్రణీత, ఆయా బరిగెల రాధిక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రెడ్డి కాలనీలోని ఏకశిలలో....

హన్మకొండ : రెడ్డి కాలనీలోని ఏకశిల కాన్సెప్ట్ స్కూల్లో భారతదేశ తొలి ప్రధాని చాచా నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం జాతీయ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉన్నత తరగతులకు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయులవలే పాఠాలు బోధించి స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏకశిలా విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి పాల్గొని నేటి బాలలే రేపటి పౌరులను, పిల్లలంతా క్రమశిక్షణ, నైతిక విలువలతో జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వప్న రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సెయింట్ థెరిస్సాలో ....

నెక్కొండ : నెక్కొండలోని సెయింట్ థెరిస్సా హై స్కూల్ లో బాలల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల చిన్నారులతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ చల్లా యాకుబ్ రెడ్డి మాట్లాడుతూ చిన్న పిల్లల మనస్తత్వం ఎలాంటి కల్మషం లేనిదని, పాఠశాలలోనే విద్యార్థి భవితవ్యం నిర్మించబడుతుందన్నారు. కార్యక్రమంలో చల్లా మమతా రెడ్డి, ఉపాధ్యాయులు మాలోత్ దేవేందర్, రమేష్ , శ్రీనివాస్, సుధాకర్, నందు, లావణ్య, రమ్య అనిత ,శ్రావణి, కవిత, మౌనిక, రచన, పుష్పలత, పిఈటి రఘు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

సంగెం : మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన శ్రీరత్న విద్యాలయంలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు కాంగ్రెస్ జిల్లా,మండల, గ్రామస్థాయి నాయకులు పెన్నులు పంపిణీ చేశారు. బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ మచ్చిక వెంకటేశ్వరు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వడ్లకొండ వాసు, పోషాల నవీన్, పరికి ఏలియా, ఉప సర్పంచ్ నాళం వీరస్వామి, దుడ్డే చిరంజీవి, పరికి యాకయ్య, నాతి సుధాకర్, ఉపాధ్యాయునిలు వైస్ ప్రిన్సిపల్ వనజ, మంజుల, స్రవంతివిద్యార్థులు పాల్గొన్నారు.

ఏకశిలా డిజి స్కూల్లో ....

మట్టెవాడ : నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని కావున పిల్లలందరూ విద్యాబుద్ధులతో పాటు విలువలను నేర్చుకోవాలని ఏకశిలా డీజే స్కూల్ డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి, పాఠశాల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి అన్నారు. మొట్టమొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజును పురస్కరించుకొని బాలల దినోత్సవం కార్యక్రమాన్ని మంగళవారం వరంగల్ నగరంలోని శివనగర్ ఏకశిల డిజి స్కూల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా డిస్టిక్ లీగల్ ఏఐడి సురేష్ చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజ్ఞాన భారతిలో....

కాశిబుగ్గ : కాశిబుగ్గలోని శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ లో మంగళవారం జాతీయ బాల దినోత్సవ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బహుజన సాహిత్య అకాడమీ జాతీయ మహిళా కార్యదర్శి డాక్టర్ సీతామహాలక్ష్మి, లయన్స్ క్లబ్ చైర్మన్ డాక్టర్ పద్మజా రెడ్డి లు మాట్లాడుతూ నేటి బాలులే రేపటి పౌరులు అనే నినాదంతో చదివి ఉన్నత స్థాయిని అధిరోహించాలని చిన్నారులకు పిలుపునిచ్చారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 134వ జయంతి సందర్భంగా బాలలదినోత్సవాన్ని నిర్వహించుకోవడం ఆనవాయితీ వస్తుందన్నారు. ఈ సందర్భంగా చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డాక్టర్ కీర్తి సతీష్, రాఖీ కొలారియా, రోజా రెడ్డి, సంధ్యారాణి పాల్గొన్నారు.













అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-శాయంపేట

రాష్ట్రంలోని ప్రతి గ్రామం అభివద్ధి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేసిందని వరంగల్ జిల్లా జడ్పీ ఛైర్పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ వరంగల్ జిల్లా జడ్పి ఛైర్ పర్సన్ గండ్ర జ్యోతి మంగళవారం మండలంలోని నరసింహులపల్లి, గట్లకానిపర్తి, సూరంపేట, కొత్తగట్టు సింగారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలకు బొట్టు పెట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి ఎమ్మెల్యే గండ్రకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, వంగాల నారాయణరెడ్డి, గుర్రం అశోక్, ఏఎంసీ ఛైర్మన్ మారపల్లి నందం, సర్పంచ్‌లు త్రిపురాల లక్ష్మి, బొమ్మ కంటి సాంబయ్య, బోల్లెద్ల రజిత రఘుపతి రెడ్డి, పెంబర్తి అనూష సంతోష్, ఎంపిటిసిలు బత్తిని రజని సత్యం, గొట్టిముక్కుల స్వాతి విష్ణు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియో గించుకోవాలని ఐసిడి ఎస్ సూపర్వైజర్ సునీత రెడ్డి అన్నారు. శాయంపేట ప్రజలకు మంగళవారం స్వీప్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కె. సునీత రెడ్డి, అంగన్వాడీ టీచర్లు జ్యోత్స్నా, శ్వేత, రత్నమాల, కవిత, అరుణ, రమ, పుష్ప లు వృద్ధులకు, వికలాంగులకు ఓటు హక్కు ఆవశ్యకత గురించి వివరించారు.

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట వడ్డేపల్లి ట్యాంక్బండ్ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ డయాబెటిస్ రోజును పురస్కరించుకొని మంగళవారం మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ రఘుపతి అధ్యక్షతన హెల్త్ క్యాంపులో సుమారు 200 మంది అసోసియేషన్ సభ్యులు నాలుగు రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాజీపేట సిఐ సార్ల రాజు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లెపల్లి రాజేష్, ట్రెజరర్ కైలాష్ అగర్వాల్, కమిటీ సభ్యులు కోండ్ర శంకర్, సారయ్య సాగర్, శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి, తిరుపతి, మైముద్ అలీ, సుధాకర్‌రెడ్డి, బాసాని నర్సింగ్ రావు, పుల్లారెడ్డి రంగారావు, అశోక్ పాల్గొన్నారు.

మధుమేహ వ్యాధిపై ప్రజలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

డయాబెటిస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సాయిని వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మధుమేహ వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి అని తెలంగాణ డయాబెటిస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సాయిని వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సంవత్సరానికి ప్రపంచ మధుమేహ దినోత్సవం ఒక నినాదం ' ఆక్సిస్ టూ డయాబెటిక్ కేర్' దీనిపై ప్రజలను అవగాహన కల్పించాలనే ఉద్దేశం తో అసోసియేషన్ సామాన్య ప్రజలకి స్క్రీనింగ్ చేయడానికి నిర్ణయించిందన్నారు. మంగళవారం ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ, వరంగల్ నగరాల్లోని ప్రధాన కూడళ్లలో గోపాల్‌పూర్ క్రాస్‌రోడ్, ఎర్రగట్టుగుట్ట, కేయూ క్రాస్ రోడ్ , వడ్డేపల్లి చర్చి కాంపౌండ్, ఎంజీఎం సర్కిల్లో తెలంగాణ డయాబెటిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మధుమేహ స్క్రీనింగ్ అవగాహన శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ కుంభం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ మధుమేహ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని, మధుమేహ వ్యాధిగ్రస్తులు కొన్ని జాగ్రత్తలతో సామాన్య జీవితాన్ని గడపవచ్చు అని అన్నారు.

ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన మెగా డయాబెటిస్ స్క్రీనింగ్, అవగాహనా శిబిరం ద్వారా సుమారు 600 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని దానిలో నుండి 31 మందికి కొత్తగా మధుమేహ వ్యాధి ఉన్నట్టు గుర్తించమని 118 మంది మధుమేహం ఉన్నవారికి పరీక్షలు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం, డాక్టర్ బత్తుల శ్రీధర్, డాక్టర్ జి.చంద్రశేఖర్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ గంజి ప్రవీణ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ అంకాతి, డాక్టర్ రఘుపతి, ఓరుగంటి ఫార్మా కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగ దారుల సదస్సు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని గొర్రెకుంట సబ్ స్టేషన్ లో నేడు విద్యుత్ వినియోగ దారుల సదస్సు నిర్వహిస్తున్నామని ఏ డీ ఈ గణేష్ పేర్కొన్నారు. సబ్ డివిజన్ పరిధిలోని గొర్రెకుంట, ఏ జే మిల్స్, స్టేషన్‌రోడ్, ఫోర్ట్ రోడ్డు కు చెందిన విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను పరిష్కరించుకునే దిశగా ఈనెల నేడు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు సంబంధిత విద్యుత్ అధికారుల దష్టికి విద్యుత్ సమస్యలు తీసుకురావాలని కోరారు.

చిరు వ్యాపారుల సంఘం దశాబ్ది వేడుకలు

నవతెలంగాణ-నెక్కొండ

చిరు వ్యాపారుల సంఘం స్థాపించి పది సంవత్సరాలైన సందర్భంగా నెక్కొండలో సంఘం సమావేశం నిర్వహించి చిరు వ్యాపారస్తుల సంఘ వ్యవస్థాపక,మండల అధ్యక్షుడు, దళిత రత్న అవార్డు గ్రహీత తాటికాయల యాకయ్యను వ్యాపారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొనరాతి లింగమూర్తి కార్యదర్శి గుండేబోయిన రాములు, కొమ్మలు, ఆర్. వీరస్వామి, సునీల్, గౌరయ్య, వెంకన్న, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జయభేరికి భారీగా తరలిన నేతలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని మామునూ రు సమీపంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయభేరి సభకు గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. సభకు తరలి వెళ్లిన వారిలో మాజీ సర్పంచ్ అడిగొప్పుల సాంబేశ్వర్, 14వ డివిజన్ అధ్యక్షుడు అడుప మహేష్, నాయకులు సౌరం చిన్ని, ఎస్కే జావిద్, పెనుకుల సాంబయ్య, డాక్టర్ కమలాకర్, తిరుపతి, ఏకామ్రాచారి, పత్తి కుమార్, సౌరం అభిలాష్, రాహుల్ ఉన్నారు.

షార్ట్ సర్క్యూట్ తో కిరాణం షాపు దహనం

కాశిబుగ్గ : ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని భవాని కిరాణం షాపులో మంగళవారం జరిగిన షార్ట్ సర్క్యూట్ తో షాపులో ఉన్న నగదు, షాపులో సామాను మొత్తం పూర్తిగా దహనమైంది. ఏనుమాముల ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం 14వ డివిజన్ బాలాజీ నగర్ కు చెందిన పత్రి వెంకట్రాజాం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలో రూము కిరాయికి తీసుకొని కిరాణా షాప్ నడుపుకుంటూ అందులోనే కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. మంగళవారం ఇంట్లో షార్ట్ సర్క్యూట్ జరిగి ఇంట్లో ఉన్న నగ దు తో పాటు, బంగారం, కిరాణ సామాను మంటల్లో కాలినట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

జోరుగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-ఐనవోలు

మండలం పున్నేల్, ఉడుతగూడెం, కొండపర్తి గ్రామంలో అరూరి రమేష్ కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని భూత్ ఇన్చార్జులు గడపగడపకు తిరుగుచు ఓటు వేయాలని ప్రచారం చేసారు. ప్రచారంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు ఉస్మాన్అలీ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దుప్పెల్లి కొమురయ్య, సర్పంచులు కత్తి దేవేందర్, ఆరోగ్యం, రాజమణి బెన్సన్, ఇల్లందుల సమ్మయ్య, జిల్లా సంపత్, సీనియర్ నాయకులు రాజు, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు ఐత కుమారస్వామి, కన్నయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు న్యాయం



నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ పార్టీ హయాంలోనే నిరుపేదలకు న్యాయం జరిగిందని జి ఎస్ ఆర్ కూతురు, కాంగ్రెస్ యువ నాయకురాలు గండ్ర అశ్విని అన్నారు. మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో జీఎస్ఆర్ గెలుపు కోరుతూ ఆయన కూతురు అశ్విని మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, చల్లా చక్రపాణి, మారపల్లి బుజ్జన్న, దుబాసి కష్ణమూర్తి, డిటి రెడ్డి, చింతల రవిపాల్, శంకర్, కట్టయ్య వరదరాజులు, మార్కండేయ, రవి, చిరంజీవి, రమేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు. శాయంపేటలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సంపత్ కుమారుడు వంశీ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.